

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



వాట్సప్‌లో ఇంటర్ హాల్‌టికెట్లు: లోకేష్

3



నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీతో రాష్ట్ర సచివాలయంలో సమావేశమైన సీఎం చంద్రబాబు

# స్వర్ణాంధ్రపైనే ఫోకస్

## విజన్ -2047 ప్రణాళికకు చేయూతనివ్వండి

- నూతన సాంకేతికత, ఆవిష్కరణలు అందించండి
- నీతి ఆయోగ్ వైఎస్ సుమన్ బేరీకి సీఎం విజ్ఞప్తి
- రాష్ట్రంలో అవకాశాలు, ఆకాంక్షలపై ప్రజంటేషన్
- అభివృద్ధిలో భాగమవుతామన్న సుమన్ బేరీ..

*ఆర్థిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు, సుస్థిరత... ప్రధానాంశాలుగా స్వర్ణాంధ్ర-2047పై ప్రధానంగా దృష్టిపెట్టాం. మానవాభివృద్ధి -ఉత్తమపాలన అంశాల్లో గ్లోబల్ లీడర్‌గా ఏపీని తీర్చిదిద్దాలన్నది మా ఆకాంక్ష. అయితే రాష్ట్రం కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా రాష్ట్ర విభజనవల్ల రెండు రాష్ట్రాల మధ్య తలెత్తిన ఆర్థిక వివాదాలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. రాష్ట్ర ఆదాయానికి గ్రోత్ ఇంజిన్‌వంటి హైదరాబాద్‌ను కోల్పోయాం. ఏపీ పూర్తిగా వ్యవసాయాధారిత రాష్ట్రం. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు మూలధన వ్యయంపై నిర్లక్ష్యం చూపింది. మౌలిక వసతులు కల్పించలేదు. ఈ సవాళ్లను అధిగమించి -వన్ ఫ్యామిలీ... వన్ ఏఐ ప్రొఫెషనల్.. వన్ ఎంట్రప్రెన్యూర్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్ డిజైన్ చేశాం. ఇలాంటి తరుణంలో కేంద్రం, నీతిఆయోగ్ సహకారం చాలా అవసరం. ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధిస్తూ.. 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు, 42 వేల డాలర్ల తలసరి సాధించేందుకు జరుగుతున్న కృషిలో మీరూ భాగం కావాలి. నీతి ఆయోగ్ మద్దతుంటే రాష్ట్రం ముందుకెళ్తుంది. వికసిత్ భారత్ 2047 సాధనలో ఏపీ మోడల్ స్టేట్‌గా ఉంటుంది.*

**సుమన్ బేరీతో సీఎం చంద్రబాబు నాయుడు**

2

## మన విధానం 'పీపుల్స్ ఫస్ట్'

- విధ్వంస రాష్ట్రంలో ఫలితాలు చూపాలంటే వేగం అవసరం
- ఫైళ్ల క్లియరెన్స్‌లో ర్యాంకులు.. పోటీతత్వం పెంచడానికే
- ఒకరు ఎక్కువ.. ఇంకొకరు తక్కువన్న భావనే లేదు..
- నా స్థానాన్ని నేనూ మెరుగుపర్చుకోవాల్సి ఉంది...
- సానుకూల దృక్పథమే ప్రగతి శిఖరాలకు రహదారి
- 'ఎక్స్' వేదికపై సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

*ప్రజలు చారిత్రక తీర్పుతో గెలిపించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు నుంచే ప్రయత్నిస్తున్నాం. అసమర్థ ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం. టీమ్‌వర్క్‌గా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమనే విషయాన్ని విశ్వసిస్తాను. మంత్రులకు ర్యాంకుల కేటాయింపు ఎవరినీ తక్కువ చేయడానికీ కాదు, ఎక్కువ చేసి చూపెట్టడానికీ కాదు. విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపాలంటే.. ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ టీమ్‌స్పిరిట్‌తో పనితీరును సమీక్షించుకుని ముందుకెళ్లాలనే సానుకూల దృక్పథమే -ర్యాంకుల ముఖ్యోద్దేశం.*



2



5

### అబద్ధాలు, అసత్యాలే జగన్ అజెండా

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధ్వజం



5

### తుగ్లక్‌ను మరిపించిన జగన్ పాలన

- విధ్వంసంమీద కామెంట్లా?
- మండిపడిన మంత్రి నిమ్మల



### థాంక్యూ సర్!

6

- సీఎంను కలిసిన శాప్ ఛైర్మన్ రవినాయుడు
- క్రీడాప్రోత్సాహకాల విడుదలపై కృతజ్ఞతలు



### అబద్ధాల ఆస్కార్ జగన్‌కే ఇవ్వాలి

4

- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఎద్దేవా

# సాగులో 30శాతం వృద్ధి

- ఐదేళ్లలో లక్ష్యాలకు చేరుకోవాన్న సీఎం చంద్రబాబు
- వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రగతికి కీలక నిర్ణయాలు
- ఉద్యానపంటల ప్రోత్సాహానికి సిద్ధమైన ప్రణాళికలు
- ఎన్ఆర్ఈజీఎస్ నిధుల వినియోగంపైనా ఆదేశాలు
- ఇక, ఏటా మూడు పంటలకు నీళ్లివ్వడానికీ సన్నాహాలు
- సూక్ష్మపోషకాలు, సాయిల్ పరీక్షలపైనా సుదీర్ఘ చర్చ
- అనుబంధ రంగాలనుంచి డ్వాక్రాలకూ ఆదాయ మార్గాలు
- మీడియాకు వెల్లడించిన వ్యవసాయ మంత్రి అచ్చెన్న



3



### విశాఖ కేంద్రంగా సౌత్‌కోస్ట్ రైల్వే జోన్

కేంద్ర కేబినెట్ ఆమోదం

7

# స్వర్ణాంధ్రపైనే ఫోకస్

- విజన్ -2047 ప్రణాళికకు చేయూతనివ్వండి
- నూతన సాంకేతికత, ఆవిష్కరణలు అందించండి
- నీతి ఆయోగ్ వైస్ సుమన్ బేరీకి సీఎం విజ్ఞప్తి
- రాష్ట్రంలో అవకాశాలు, ఆకాంక్షలపై ప్రజంటేషన్
- అభివృద్ధిలో భాగమవుతామన్న సుమన్ బేరీ..




అమరావతి (చైతన్య రథం): వన్ ఫ్యామిలీ... వన్ ఏఐ ప్రొఫెషనల్ -వన్ ఎంట్రప్రెన్యూర్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని, దీనికి కేంద్ర సాయం అవసరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీతి ఆయోగ్ వైస్‌చైర్మన్ సుమన్ బేరీతో అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయాలనికి వచ్చిన సుమన్ బేరీకి... ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అవకాశాలు, అభివృద్ధి ఆకాంక్షలను ముఖ్యమంత్రి వివరించారు. ఆవిష్కరణలు -సాంకేతికత అందించడం, నూతన విధానాల అమలుకు తోడ్పడటంలో నీతి ఆయోగ్ సహకారాన్ని ఈ సందర్భంగా కోరారు. ఏపీ ప్రతీ ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు, తద్వారా 42 వేల డాలర్ల తలసరి ఆదాయానికి అందరూ చేరుకునేలా ప్రయత్నిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. నీతి ఆయోగ్ మద్దతుంటే రాష్ట్రం మరింత ముందుకెళ్తుందని... వికసిత్ భారత్ 2047 సాధనలో ఏపీ మోడల్ స్టేట్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం ఆకాంక్షపై సుమన్ బేరీ స్పందిస్తూ.. కేంద్రానికి -రాష్ట్రానికి ఇది అనుకూల సమయం. అభివృద్ధికి ఎంతో ఆస్కారముంది. ఆ అభివృద్ధిలో నీతి ఆయోగ్ భాగస్వామ్యం కచ్చితంగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## 'సర్ణాంధ్ర-2047'పైనే ఫోకస్

ఆర్థిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు, సుస్థిరత... ప్రధానాంశాలుగా స్వర్ణాంధ్ర-2047పై ప్రధానంగా దృష్టిపెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. మానవాభివృద్ధి -ఉత్తమ పాలన అంశాల్లో గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. అయితే రాష్ట్రం కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోందని... అందులో ముఖ్యంగా రాష్ట్ర విభజనవల్ల రెండు రాష్ట్రాల మధ్య తలెత్తిన ఆర్థిక వివాదాలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం, రాష్ట్ర ఆదాయానికి గ్రోత్ ఇంజిన్‌వంటి హైదరాబాద్‌ను కోల్పోవడం, ఏపీ పూర్తిగా వ్యవసాయాధారిత రాష్ట్రం కావడం, గత ప్రభుత్వం ఐదేళ్లపాటు మూలధన వ్యయంపై నిర్లక్ష్యం చూపడం, మౌలికవసతులను కల్పించకపోవడం... వంటివి ఉన్నాయన్నారు.

## సవాళ్లు ఎదురైనా సాధిస్తాం

పాలనలో పలు అడ్డంకులు తలెత్తినా రాష్ట్రానికి ఉన్న అనుకూలతలతో అన్ని విధాలా బలోపేతం చేసేందుకు శ్రమిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. దేశంలో ఏపీ 3వ అతిపెద్ద తీర ప్రాంతం కలిగి ఉండటం, పోర్టులు -రైల్వే -హైవేలతో అతిపెద్ద కనెక్టవిటీ, 3 ఇండస్ట్రియల్ కారిడార్లు, తూర్పు-ఆగ్నేయాసియాకు గేట్‌వే కావడం, పునరుత్పాదకత విద్యుత్, డేటా టెక్నాలజీలో పెట్టుబడులను ఆకర్షించడం ఏపీకి ప్రధాన సానుకూలాంశాలుగా వివరించారు.

## రాష్ట్రంలో 3 గ్రోత్ హబ్‌లు

దేశంలోని 4 గ్రోత్ హబ్‌లో ఒకటిగావున్న విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)తో పాటు తిరుపతి, అమరావతిని రీజినల్ గ్రోత్ హబ్‌లుగా మలిచేందుకు నీతి ఆయోగ్ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. బ్లూ ఎకానమీ, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ డెవలప్‌మెంట్.. గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామన్నారు. డేటా సేకరణ, బెస్ట్ ప్రాక్టీసెస్, స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్స్, ప్రైవేట్ పెట్టుబడులను ఆకట్టుకోవడం, ఎఫ్‌డీఐ, రిసోర్స్ మొబిలైజేషన్ తదితర విషయాల్లోనూ నీతిఆయోగ్ కీలకపాత్ర పోషించాలనే ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రతి మూడు నెలలకు సమీక్ష చేయాలన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, స్కిల్లింగ్ హబ్స్, స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల బలోపేతంలో ఏపీ ప్రభుత్వం -నీతి ఆయోగ్ కలిసి పనిచేయాలని ప్రతిపాదించారు. ఏపీ తీసుకున్న కీలక కార్యక్రమాలైన నదుల అనుసంధానం, పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన, 2047 విజన్‌లోని పది ప్రధాన సూత్రాల అమలుకు నీతి ఆయోగ్ ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. 3 సీ పోర్టులు, 3 ఎయిర్ పోర్టులు ఉన్న తిరుపతి- చెన్నయ్- నెల్లూరును ట్రై సిటీగా తీర్చిదిద్దితే ఆ ప్రాంతం అభివృద్ధిలో దూసుకువెళ్తుందన్నారు.

## కారు దగ్గరకు వెళ్లి మరీ వీడ్కోలు

హైదరాబాద్‌లో తాను అభివృద్ధి చేసిన జినోమ్ వ్యాలీలో ఇప్పుడు 700 కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఇదే స్ఫూర్తితో అత్యుత్తమ పాలసీలను ఏపీలో అమలు చేయాలనేది తమ విధానమని ముఖ్యమంత్రి చెప్పారు. 2029కల్లా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సుల స్థానంలో 11 వేలకు పైగా ఈవీ బస్సులను ప్రవేశ పెట్టాలని భావిస్తున్నట్టు, అలాగే రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లపైనా రూఫ్ టాప్ సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని చెప్పారు. సచివా లయానికి తొలిసారి వచ్చిన సుమన్ బేరీకి ఘనంగా స్వాగతం పలకడమే కాకుండా... సమావేశం అనంతరం ఆయన తిరిగి వెళ్లేటప్పుడు కారు దగ్గరకు వెళ్లి మరీ ముఖ్యమంత్రి వీడ్కోలు పలికారు.



# మన విధానం 'పీపుల్స్ ఫస్ట్'



- విధ్వంస రాష్ట్రంలో ఫలితాలు చూపాలంటే వేగం అవసరం
- ఫైళ్ల క్లియరెన్స్‌లో ర్యాంకులు.. పోటీతత్వం పెంచడానికే
- ఒకరు ఎక్కువ.. ఇంకొకరు తక్కువన్న భావనే లేదు..
- నా స్థానాన్ని నేనూ మెరుగుపర్చుకోవాల్సి ఉంది...
- సానుకూల దృక్పథమే ప్రగతి శిఖరాలకు దారి
- 'ఎక్స్' వేదికపై సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): 'ప్రజలు చారిత్రక తీర్పుతో గెలిపించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు నుంచే ప్రయత్నిస్తున్నాం. అసమర్థ ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్ట పడుతున్నాం. టీమ్ వర్క్‌గా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమనే విషయాన్ని విశ్వసిస్తాను. మంత్రులకు ర్యాంకుల కేటాయింపు ఎవరినీ తక్కువ చేయడానికీ కాదు, ఎక్కువ చేసి చూపెట్టడానికీ కాదు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ పెట్టారు.

"పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్ల వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు వేగంగా అడుగులేస్తున్నాం. ఎదురవు తున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని సుపరిపాలన అందిస్తున్నాం. ఇచ్చిన హామీ మేరకు 'సూపర్ సిక్స్' పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తాం.

అయితే లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ టీమ్‌స్పిరిట్‌తో పనితీరును సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులిచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. తక్కువ చేయడానికీ కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతోపాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్స్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామస్థాయిలో చిరుద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను.

# సాగులో 30శాతం వృద్ధి

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర వ్యవసాయ అనుబంధ రంగాల్లో రానున్న ఐదేళ్లలో 30శాతం వృద్ధి రేటు సాధన లక్ష్యంగా పటిష్టమైన చర్యలను చేపట్టనున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక రంగంలో 15.86 శాతం వృద్ధిరేటుందని, దీన్ని తొలిదశలో 20శాతానికి, తదుపరి రానున్న ఐదేళ్లలో 30 శాతానికి పెంచేలా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో నేడు రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఆయా రంగాలలో గణనీయమైన వృద్ధిరేటును సాధించేవిధంగా పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించేందుకు వ్యవసాయ, హార్టీకల్చర్, పశుసంవర్ధకం, ఆక్వాకల్చర్ తదతర అంశాలపై వర్కుషాపు నిర్వహించి స్టేక్‌హోల్డర్ల అభిప్రాయాలను తీసుకుని.. అందుకు అనుగుణంగా ఆయారంగాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రంలో 18 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయని, వాటి ద్వారా దాదాపు 1.52 లక్షల కోట్ల స్థూల విలువ ఆధారిత ఆదాయం వస్తుందన్నారు. అయితే ప్రతి ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో వ్యవసాయ పంటలు 52 లక్షల ఎకరాల్లో సాగు చేయడం జరుగుతుందని, దాని ద్వారా కేవలం రూ.57 వేల కోట్లు జీవీఏ రాష్ట్రానికి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉద్యాన పంటలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని సీఎం ఆదేశించారన్నారు. ప్రస్తుతం అనంతపురం జిల్లాను హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేవిధంగా పైలెట్ ప్రాజెక్టు అమలు చేయడం జరుగుతున్నదని, దశల వారీగా అన్ని జిల్లాలో ప్రాజెక్టు అమలుకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. అందుకే ఉద్యాన పంటల సాగులో పెద్దఎత్తున ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు వినియోగించుకోవాలని నిర్ణయించామన్నారు. ఉద్యానవన పంటల సాగులో ఇప్పటి వరకూ దాదాపు రూ.40 కోట్లమేర ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను వినియోగించుకోవడం జరుగుతోంది. దాన్ని రూ.200 కోట్లకు పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. అదేవిధంగా దాదాపు 50 వేల ఎకరాల్లో బిందునీటి సేద్యం అమలు చేయాలని నిర్ణయించామన్నారు. చిరుధాన్యాలతోపాటు మర్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉన్న పలురకాల పంటల సాగును ప్రోత్సహించేలా చర్యలు తీసుకున్నామన్నారు.



- ఐదేళ్లలో లక్ష్యాలకు చేరుకోవాన్న సీఎం చంద్రబాబు
- వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రగతికి కీలక నిర్ణయాలు
- ఉద్యానపంటల ప్రోత్సాహానికి సిద్ధమైన ప్రణాళికలు
- ఎన్ఆర్ఈజీఎస్ నిధుల వినియోగంపైనా ఆదేశాలు
- ఇక, ఏటా మూడు పంటలకు నీళ్లివ్వడానికీ సన్నాహాలు
- సూక్ష్మపోషకాలు, సాయిల్ పరీక్షలపైనా సుదీర్ఘ చర్చ
- అనుబంధ రంగాలనుంచి డ్వాక్రాలకూ ఆదాయ మార్గాలు
- మీడియాకు వెల్లడించిన వ్యవసాయ మంత్రి అచ్చెన్న




రాష్ట్రంలో రైతులకు చేయూత అందించేందుకు.. వ్యవసాయరంగ సమగ్రాభివృద్ధికి కేంద్రం ప్రకటించిన వ్యవసాయ బడ్జెట్ నుండి రాష్ట్రానికి పెద్దఎత్తున నిధులను తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది మూడు వ్యవసాయ పంటలు సాగు చేసేలా నీరు అందజేయాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. అందుకు అనుగుణంగా జూన్‌లోనే నారుమళ్లువేసేలా నీరు అందజేస్తామని, అక్టోబరు నుంచి 80 రోజులపాటు రెండో పంట సాగు చేసేలా.. తదుపరి మూడోపంటగా మొక్క జొన్న, నువ్వులు తదితర పంటలు పండించేలా నీటిని అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి వెల్లడించారు. ఈ అంశాలపై 'పొలం పిస్తుంది' కార్యక్రమం ద్వారా రైతుల్లో అవగాన కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇకపై అన్ని ముఖ్యమైన పంటలకు కనీస మద్దతుధరను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకుంటామన్నారు ఇకపై సాయిల్ పరీక్షలు నూరుశాతం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, పరీక్షలు ఆధారంగా సూక్ష్మపోషకాలను దాదాపు 50నుండి 70 శాతం వరకు రాయితీపై అందించే చర్యలు తీసుకుంటామన్నారు. పశుగ్రాసం పెంచడంలో డ్వాక్రాలను ప్రోత్సహించండతోపాటు పాలు పితికే మిషన్లను వారికి అందజేసి డ్వాక్రా మహిళల ఉపాధి అవకాశాలను కూడా మెరుగు పర్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

అదేవిధంగా రాష్ట్రంలో ఆక్వారంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఆక్వా సాగు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నిర్ణయిందని, అందుకు లైసెన్సింగ్ విధాన్ని త్వరలోనే అమల్లోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచిన నేపథ్యంలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల యూనివర్సిటీల్లోని ఉద్యోగులకూ 62ఏళ్లు పెంచాలని నిర్ణయించామన్నారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు ప్రస్తుతం రూ.25 వేలు స్టైఫండ్ ఇస్తుండగా, వెటర్నరీ డాక్టర్లకు, వ్యవసాయ కోర్సులు చదివే విద్యార్థులకు కేవలం రూ.7000/- మాత్రమే స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని, ఆ స్టైఫండ్‌ను రూ.10.500/-లకు, పీజీలకు రూ.12,000/-లకు పెంచామన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ సీఎస్ బి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మ్యాన్యుఫాక్చరింగ్, సర్వీసు రంగాలు నిలద్రొక్కుకోవాలంటే ఇంకా కొంత సమయం పడుతుందని, ఈ నేపథ్యంలో వ్యవసాయ అనుబంధ రంగాల జివిఎస్/ జిఎస్‌డిపి కంట్రిబ్యూషన్ పెద్దఎత్తున పెంచేలా ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుందన్నారు. అందుకు మూడు గ్రోత్ ఇంజన్లుగా హార్టీకల్చర్, ఆక్వాకల్చర్ మరియు లైవ్ స్టాక్ పరిగణలోకి తీసుకుని ఆయారంగాల సమగ్రాభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెద్దఎత్తున వినియోగించనున్నట్టు చెప్పారు. వ్యవసాయ కమినషర్ ఢిల్లీరావు, ఫిషరీస్ కమిషనర్ రామశంకర్‌నాయక్ సమావేశంలో పాల్గొన్నారు.

# వాట్సప్‌లో ఇంటర్ హాల్ టికెట్లు

- సులభంగా డౌన్‌లోడ్ చేసుకోండి
- పరీక్షల్లో మెరుగ్గా రాణించండి
- విద్యార్థులకు ఆల్ ది బెస్ట్
- మంత్రి నారా లోకేష్ విషెస్

అమరావతి (చైతన్యరథం): ఇంటర్ విద్యార్థుల హాల్ టికెట్లు ప్రభుత్వ వాట్సప్ సర్వీస్.. మనమిత్రలో, అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, వాటిని విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. ఇంటర్ రెండో సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు సులువుగా ప్రాక్టికల్ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్షల్లో మెరుగ్గా రాణించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షిస్తూ.. ఆల్ ది బెస్ట్ చెప్పారు.

దేశంలోనే తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను ఈ విధానంలో అందించాలని నిర్ణయం తీసుకుంది. శుక్రవారం నుంచే ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించింది. అంటే ఇంటర్ విద్యార్థులు తమ హాల్ టికెట్‌ల కోసం ఇంటర్నెట్ కేంద్రాలకు పరుగులు పెట్టాల్సిన పని లేదు. సులభంగా తమ మొబైల్ ఫోన్ల ద్వారానే వారు తమ హాల్ టికెట్ లను పొందవచ్చు. వెరసి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా విద్యార్థులకు శ్రమ తగ్గిపోయిందని చెప్పాలి.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ కొత్త సేవలను ప్రారంభించారు. యువగళం పేరిట లోకేష్ చేపట్టిన పాదయాత్రలో ప్రజలు, ప్రత్యేకించి విద్యార్థుల నుంచి వ్యక్తమయిన సమస్యల పరిష్కారం కోసమే ఆయన ఈ సేవలను ప్రారంభించారు. ఇటీవలే మంత్రి లోకేష్ చేతుల మీదుగా ఏపీలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభమయిన సంగతి తెలిసిందే.

**హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవడానికి సులభమైన మార్గాలు:**

1. విద్యార్థుల కాలేజీ లాగిన్ ద్వారా
2. అధికారిక BIE AP వెబ్‌సైట్: (https://bie.ap.gov.in/) ద్వారా
3. మన మిత్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాట్సప్ సర్వీస్ (9552300009) ద్వారా వాట్సప్ ద్వారా ఇంటర్ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోండిలా:



మొదట మొబైల్ ఫోన్‌లో ఏపీ వాట్సప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009కు హాయ్ (నఱ) అని మెసేజ్ చేయాలి

సేవను ఎంచుకోండి అంటూ ఒక ఆప్షన్ వస్తుంది..

దానిపై క్లిక్ చేస్తే అక్కడ కొన్ని సేవలు కనిపిస్తాయి..

అందులో ఎడ్యుకేషన్ సేవలపై క్లిక్ చేయాలి..

అందులో పరీక్ష హాల్ టికెట్ డౌన్‌లోడ్‌పై క్లిక్ చేయాలి..

ఇంటర్మీడియట్ పరీక్షల హాల్ టికెట్ డౌన్‌లోడ్ అనే ఆప్షన్ ఉంటుంది..

పూర్వపు హాల్ టికెట్ నంబర్ / IPE 2025 హాల్ టికెట్ నంబర్ / ఆధార్ నంబర్ మరియు పుట్టిన తేదీని ఎంటర్ చేయండి..

దీంతో మీ ఫోన్‌లోనే సింపుల్‌గా హాల్ టికెట్ డౌన్‌లోడ్ అవుతుంది.

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్, వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 10 నుంచి 20వ తేదీ వరకు ఏపీ ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఇవి రెండు సెషన్లలో జరుగుతాయి. ఒకేషనల్ ఇంటర్ వారికి 22వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి.

ఇక వార్షిక పరీక్షలలో భాగంగా మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు జరుగుతాయి. అలాగే మార్చి 3 నుంచి 20 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది.

కాగా..ఫీజులు చెల్లించలేదని, తదితర కారణాలతో పలు కాలేజీలు విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే వాటన్నింటికీ చెక్‌పెడుతూ ప్రభుత్వం వాట్సప్‌లో హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అబద్ధాల ఆస్కార్ జగన్‌కే

- దాచుకోవడం, దోచుకోవడమే ఆయన నైజం
- కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం సిగ్గుచేటు
- చంద్రబాబుపై విమర్శలు పిచ్చికి పరాకాష్ట
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): అబద్ధాలలో ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిన వ్యక్తి జగన్‌రెడ్డి అని గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. శుక్ర వారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో పార్టీలో ఎవరినీ కలవలేదని, ఎవరితో మాట్లాడలేదని తానే ఒప్పు కుంటున్నాడని, దాచుకోవడం దోచుకోవడం అంటే ఏంటో చూపించడానికే జగన్ 2.0 అవతారం ఎత్తబోతున్నాడని మండిపడ్డారు. పరిపాలనాదక్షుడైన చంద్రబాబుపై విమర్శలు చేయడం జగన్ పిచ్చికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. తాను దోచుకున్న సొమ్ము చంద్ర బాబు దోచుకున్నట్లుగా.. తన అప్పులు కూటమి ప్రభుత్వం చేసినట్లు అబద్ధాలు చెబుతూ దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటన్నారు. 20,000 కోట్లు గత ఏడాది ఏప్రిల్, మే నెలల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసినవేనని చెప్పారు. ఎన్నికల కోడ్ సమయంలో తెచ్చిన అప్పులతో రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. జగన్‌రెడ్డిలాగా చంద్రబాబు రుషికొండ ప్యాలెస్‌లు కట్టుకోలేదు. ఇంటి చుట్టూ కోట్లు పెట్టి ఇనుప కంచెలు కట్టు కోలేదన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టి 8 లక్షల కోట్ల రాష్ట్ర సంపద దోచుకున్నాడని ధ్వజమెత్తారు. ఐదేళ్లలో విపత్తు నిధులు, పోలవరం, గ్రామపంచాయతీలు సహా కేంద్రం ఇచ్చిన నిధులన్నీ దారి మళ్లించి.. డ్వాక్రా మహిళలు పొదుపు సొమ్ము రూ.2,100 కోట్ల సైతం మింగేసిన తిమింగలాలని మండిపడ్డారు. ఐదేళ్ల పాటు వేలాది మంది మహిళలపై అరాచకం చేసినా ఒక్కరిపై జగన్ చర్యలు తీసుకోలేదని సొంత తల్లికి, చెల్లికి అన్యాయం చేసిన జగన్‌రెడ్డి ఈ రోజు నీతులు చెప్పడం విడ్డూరమన్నారు. గత ఐదేళ్లు తన నాయ కులతో బూతులు మాట్లాడించిన జగన్‌రెడ్డి ఈ రోజు నీతులు చెబున్నారని మండిపడ్డారు. మీలా అసహ్యంగా, అవమానకరంగా తాము మాట్లాడలేమని, చంద్రబాబు పార్టీ నాయ కులకు క్రమశిక్షణ, నీతి నిజాయితీ నేర్పించారన్నారు. అసెంబ్లీకి రావడంపై జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు స్పీకర్‌ను అడగమంటున్నాడని, 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై సభలో చర్చించకపోతే రాజీనామా చేయాలని హితవుపలికారు. జగన్ బయటకు రావాలంటే శవం కావాలి. శవాలతోనే రాజకీయం చేస్తారని ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచకాలు, నేరాలు, ఘోరాలు చెప్పనలవికానివని, చంపేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని జగన్ పక్కన పెట్టుకుని తిరుగుతారన్నారు.

జగన్‌రెడ్డి పాలనలో సర్పంచులకు, స్థానిక సంస్థలకు అధికారం లేక పనులు సాగని పరిస్థితని, ఐదేళ్లలో ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా జగన్‌రెడ్డి మొహం చూపించలేదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.4000 పెన్షన్ చంద్రబాబు ఇస్తు న్నారని గుర్తుచేశారు. ఏడు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఈ ఏడు నెలల్లో ప్రజలెవరైనా ఇబ్బందులున్నా యని జగన్‌కి చెప్పారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలుపై ధర్నాకి పిలుపునిస్తే ప్రజలెవరైనా వచ్చారా అని ప్రశ్నించారు. ఎందుకంటే ధాన్యం కొన్న సొమ్మును 24 గంటల్లోనే రైతులకు జమ అయ్యాయి..రైతులకు ఇబ్బందులు లేవు కాబట్టే రాలేదని హితవుపలికారు. విద్యార్థులకు ఫీజు బకాయిలు పెట్టింది మీరే, ధర్నాకు పిలుపుని చ్చేది మీరే అని దుయ్యబట్టారు. మీరు పెట్టిన బకాయిలు తీర్చడానికే సగం సొమ్ము ఖర్చవుతుందన్నారు. జగన్ హయాంలో రోడ్ కనెక్టివిటీ లేక గిరిజన ప్రాంతాలలో గర్భిణులు అష్టకష్టాలు పడ్డారని, చంద్రబాబు ప్రభుత్వ మొచ్చాక 350 కోట్లతో గిరిజ న గ్రామాలలో రహదారి సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. గిరిజనులను జగన్‌రెడ్డి చిన్న చూపు చూసి వసతిగృహాలను నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వ మొచ్చాక గిరిజన గ్రామాల్లో వసతిగృహాలు పునరుద్ధరించి అనేక సేవలందిస్తుందన్నారు. ఐటీడీ ఏలను, ట్రైకార్ రుణాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరిం చిందని, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్‌తో పాటు అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. జగన్‌రెడ్డి దొంగ మాటలు, కట్టుకథలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. తల్లికి చెల్లికి అన్యాయం చేసి బాబాయ్ హత్యని గుండెపోటుగా చిత్రీకరించిన జగన్ విశ్వసనీయత గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్షల కోసం పనిచేయడం నిజమైన విశ్వసనీయత అని కష్టపడి పనిచేయడానికి, నిజాయి తీకి, విశ్వసనీయతకు నిలువుటద్దం చంద్రబాబు అని స్పష్టం చేశారు. జగన్‌కు విశ్వసనీయత లేకే ఆ పార్టీలో ఎవరూ ఇమడలేక బయటికొస్తున్నారని వ్యాఖ్యానించారు.

# ఇక ఫోన్‌లోనే ధృవపత్రాలు

- ప్రతి పౌరుడికీ డిజీ లాకర్ సదుపాయం కల్పిస్తాం
- వాట్సాప్‌లోనే అన్ని పత్రాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- డేటా అనుసంధానంతోనే పౌరులకు మెరుగైన సేవలు
- ఆ ప్రక్రియను అధికారులు సత్వరమే పూర్తి చేయాలి
- ప్రతి శాఖలో చీఫ్ డేటా టెక్నికల్ అధికారిని నియమించాలి
- ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఆదేశాలు




అమరావతి(చైతన్యరథం): రాబోయే రోజుల్లో పౌరులు తమకు సంబంధించిన ధృవీ కరణ పత్రాలేవీ భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని,తమ మొబైల్ ఫోన్ లోనే అన్ని పత్రాలు డిజిటల్ రూపేణా పొందుపరచవచ్చని ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు. దీనికోసం ప్రతిపౌరుడికి ప్రత్యేకంగా డిజీ లాకర్ సదుపాయం కల్పించున్నామ న్నామని వెల్లడించారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియపై ఆయా శాఖలు, విభాగాధిపతులతో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఇప్పటికీ కూడా ఒక సింగిల్ సోర్స్ ఆఫ్ డేటా అనేది లేదన్నారు. ఆయా శాఖల్లో చాలా డేటా ఉన్నప్పటికీ అది ఇప్పటికీ ఒకచోట అనుసంధానం కాలేదని, దానివల్ల పౌరులకు ప్రభుత్వం అందించే సేవలు మరింత సమర్థవంతంగా అందించడానికి సాంకేతిక అవరోధాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా పౌరులకు వారికి కావాల్సిన అన్ని సేవలు వారి చేతిలోని మొబైల్ ఫోన్ ద్వారా నే అందించాలన్నది ముఖ్య మంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆర్టీజీఎస్ ఒక పెద్ద డేటా లేక్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో ఉన్న డేటాను ఈ డేటా లేక్‌తో అనుసంధానం చేస్తామని, తద్వారా పౌరులకు డిజిటల్ సేవలు మరింత మెరుగ్గా అందించే సదుపాయం కల్పిస్తామని వివరించారు.

## కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు

పౌరులు కావాల్సిన సర్టిఫికెట్ల కోసం ఏ కార్యాలయానికి, ఏ అధికారి వద్దకు వెళ్ల కుండా తమ ఫోన్‌లోనే ఇట్టే సులభంగా పొందేలా చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇటీవలే వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించినట్లు చెప్పారు. దీనికోసం మెటా సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని తెలి పారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 161 సేవలు అందుబాటులో ఉన్నాయ న్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు కావాల్సిన అన్ని సేవలు, ధృవీకరణ పత్రాలు ఇందులో పొందే సదుపాయం కల్పించను న్నట్లు తెలిపారు. ఒక పౌరుడు తనకు సంబం ధించిన విద్యార్హత, కుల, ఆదాయ, జనన, మరణ తదితర ధృవీకరణ పత్రాలు మొత్తం కూడా వాట్సాప్ ద్వారానే డౌన్ లోడ్ చేసుకోవచ్చని, ఎవరి చుట్టూ తిరగాల్సిన పని ఉండబోదన్నారు. అలాగే రాబోయే రోజుల్లో పౌరులు తమకు సంబంధించి సర్టిఫికెట్లను భౌతికంగా తమతో తీసుకెళ్లాల్సిన అసవరం ఉండబో దని, తమ ఫోన్‌లోనే ఆ సర్టిఫికెట్లను డౌన్‌లోడ్ చేసు కుని పొందుపరచవచ్చన్నారు. ఆ దిశగా వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రభుత్వం అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి పౌరుడికి డిజీ లాకర్ సదుపాయం కల్పించి వారు తమ ధృవీకరణ పత్రాలు అందులో భద్రపరచుకునేలా చేస్తామని వివరించారు. వాట్సాప్ ద్వారానే పౌరులు చెల్లింపులు కూడా నిర్వహించుకునే సదుపాయం కల్పిస్తున్న ట్లు వివరించారు. వాట్సాప్ లోనే ప్రభుత్వానికి అర్జీలు, ఫిర్యాదులు చేయొచ్చని తెలిపారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ సేవలను తెలుగు, ఇంగ్లీషు భాషల్లో అందిస్తున్నామని, అయితే సరిహద్దు రాష్ట్రాల్లోని జిల్లాల్లో ఉన్న ప్రజల సౌకర్యార్థం ప్రాంతీయ భాషలైన తమిళం, ఒరియా, కన్నడ భాషల్లో కూడా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. చదువు రాని పౌరులు తాము నేరుగా వాయిస్ ద్వారానే ప్రభుత్వానికి ఫిర్యాదు, అర్జీలు సమర్పించే అవకాశం కూడా కల్పించడానికి ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. అయితే ఇవన్నీ పౌరులకు మరింత మెరుగ్గా అందించాలంటే శాఖల మధ్య డేటా అనుసంధానం వేగవంతంగా జరగాల్సిన అవసరముందని చెప్పారు.

## సీడీటీఓను నియమించుకోండి

ప్రతి శాఖలోనూ ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీఓ)ను నియమించు కోవా లని అధికారులకు సూచించారు. తమ శాఖలో అలాంటి వ్యక్తిని రెండురోజుల్లోపు గుర్తించి వారికి ఈ బాధ్యతలు అప్పజెప్పాలని తెలిపారు. అదే విధంగా ఆర్టీజీఎస్ డేటా లేక్‌తో ఆయా శాఖలు తమ వద్ద ఉన్న డేటాను షేర్ చేసుకునే ప్రక్రియ వారంరోజుల్లో పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణదాధికారి కె.దినేష్‌కుమార్, డిప్యూటీ సీఈవో మాధురి, పౌరసరఫరాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సౌరవ్ గౌర్, ఐజీ టెక్నికల్ సర్వీస్ శ్రీకాంత్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వీరపాండ్యన్, జీఎస్‌డబ్ల్యూ డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు, అసత్యాలే జగన్ అజెండా

- విశ్వసనీయతకు అర్థం తెలియని విధ్వంస పాలకుడు
- ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్న జగన్
- ఐదేళ్ల పాలనంతా దోపిడీలు, దాడులే
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధ్వజం

అమరావతి (చైతన్యరథం): అబద్ధాలు, అసత్యాలే జగన్ అజెండా అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో పల్లా మాట్లాడుతూ విశ్వసనీయత, నీతి, నిజాయితీ అని జగన్‌రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. జగన్ హయాంలో ఏనాడూ ప్రజాస్వామ్యబద్ధంగా పాలన నడిపించలేదని, అధికారం కోల్పోయేసరికి విశ్వసనీయత, నీతి, నిజాయితీ అనే కొత్త మాటలు వస్తున్నాయని విమర్శించారు. ప్రజాతీర్పును అపహాస్యం చేసే విధంగా అసెంబ్లీకి రాను.. మీడియా వేదికగా ప్రజాగొంతుకను వినిపిస్తానని జగన్ అంటున్నారని తప్పుబట్టారు. నిజమైన ప్రజానాయకుడు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలన్నారు. ప్రజా తీర్పును గౌరవించటం జగన్ రెడ్డికి తెలియదని తప్పుబట్టారు. 2019లో టీడీపీకి 23 సీట్లే వచ్చినా ప్రజా తీర్పును గౌరవించి చంద్రబాబు అసెంబ్లీలో నడుచుకున్న తీరును జగన్ గమనించాలని పల్లా హితవు పలికారు.

**ప్రజాతీర్పును అగౌరవపరచడమే..**

ప్రజానాయకుడు అంటే ప్రజలు ఏ విధంగా తీర్పు ఇచ్చినా దానిని గౌరవించే విధంగా నడుచుకోవాలి. అసెంబ్లీకి వెళ్లి ప్రజాగొంతుకను వినిపించాలి. అలా కాదు, నాకు తక్కువ సీట్లు వచ్చాయి.. నేను అసెంబ్లీకి వెళ్లను.. మీడియా ముఖంగానే మాట్లాడుతానని అంటే ప్రజాతీర్పును అగౌరవపరడమేనన్నారు. ఐదేళ్ల పాలనలో దారుణాలకు, దాడులకు, దోపిడీలకు జగన్ రెడ్డి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. బాబాయ్‌ని హత్య చేసి చంద్రబాబుపై నెట్టిన తీరు, ప్రతిపక్ష నాయకులపై దాడులు చేసిన విధానం, మద్యం, ఇసుక, మైనింగ్‌లో చేసిన దోపిడీలు ఇందుకు నిదర్శనం. 2019-2024 మధ్య నాసిరకం మద్యం



విక్రయించి ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకున్నారు. ఈనాటికి కూడా ఆ మద్యం తాగిన వాళ్ళు 3 లక్షల మందికి పైగా అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 35 వేల మంది మృతి చెందారని పల్లా దుయ్యబట్టారు.

**బీసీలను అవమానించిన జగన్**

పేరుకు మాత్రం 56 బీసీ కార్పొరేషన్లు పెట్టి బీసీలను అగౌరవపరిచే విధంగా సరైన కార్యాలయం గాని, కుర్చీలు గానీ ఇవ్వకుండా జగన్ అవమానించారు. స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి 16 వేల మంది బీసీ నాయకులను పదవులకు దూరం చేశారని పల్లా మండిపడ్డారు. ఇప్పుడేమో నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ గొంతు చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు 34 శాతం రిజర్వేషన్లతో సముచిత స్థానం కల్పిస్తోందని పల్లా తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదని జగన్ రెడ్డి అంటున్నాడు. అమలు కాకుండానే అన్న క్యాంటీన్లు ప్రారంభించారా, పింఛన్‌ను రూ.4 వేలకు పెంచి వాలంటీర్లు లేకుండానే ఇంటింటికి పంపిణీ చేస్తున్నారా అని పల్లా ప్రశ్నించారు. 2019 ఎన్నికల హామీల్లో పింఛన్‌ను రూ.3000 చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి.. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి రూ.250లు పెంచుకుంటూ పోతామని మాటమార్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలు, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రజలు గమనిస్తున్నారన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రాష్ట్రానికి పెట్టుబడులొస్తున్నాయి. నిజమైన విశ్వసనీయత, క్రెడిబిలిటీ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడేనని పల్లా ఉద్ఘాటించారు.

# తుగ్లక్‌ను మరిపించిన ఐదేళ్ల పిచ్చిపాలన



- విధ్వంసం గురించి జగన్ మాట్లాడటం విడ్డూరం
- రివర్స్ పాలనతో పోలవరం సర్వనాశనం
- అరాచక, అసమర్థ జగన్‌ను ఆంధ్రులు ఎప్పటికీ క్షమించరు
- మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు

విజయవాడ (చైతన్యరథం): విధ్వంస కారుడు జగన్.. విధ్వంసం గురించి వివరించడం ఈ శతాబ్దపు విడ్డూరం అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు విమర్శించారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ చంద్రబాబు పాలనపై నోటికి వచ్చినట్లు మాట్లాడిన జగన్ తీరుపై మండిపడ్డారు. పిచ్చి నిర్ణయాలకు, అడ్డగోలు విధానాలకు, ప్రజాకంటక పాలనకు చరిత్రలో తుగ్లక్ పాలనను నిదర్శనంగా చెప్పుకునేవారు. గత ఐదేళ్ల జగన్ పాలన చూసిన ప్రజలు తుగ్లక్‌ను మర్చిపోయారు.

జగన్ పాలన కంటే తుగ్లక్ పాలనే మెరుగన్న అపఖ్యాతి మూటగట్టుకున్న వ్యక్తి సుపరిపాలన అందిస్తున్న సీఎం చంద్రబాబుపై విమర్శలు చేయటం హాస్యాస్పదం. భవిష్యత్తులో చెత్త పరిపాలనకు ఎవరైనా ఒడిగడితే తుగ్లక్ పాలనకు బదులు జగన్ పాలన అని ఎద్దేవా చేసే స్థాయికి జగన్ దిగజారిపోయాడని మంత్రి నిమ్మల దుయ్యబట్టారు.

**పోలవరాన్ని నిండా ముంచేశారు**

జగన్ 5 ఏళ్ళ రివర్స్ పాలన చూసి ఇతర రాష్ట్రాలే కాదు....ప్రపంచదేశాలే నివ్వెరపోయాయని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. ఎక్కడి అభివృద్ధి పనులు అక్కడే ఆపేసి రివర్స్ టెండరింగ్ పేరిట డబ్బు ఆదా చేశానంటూ పోలవరం ప్రాజెక్టును జగన్ పడుకోబెట్టేసాడని నిమ్మల ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ నిర్లక్ష్యం కారణంగానే పోలవరం ప్రాజెక్టు ఉనికే ప్రశ్నార్థకం అయిందన్నారు. జగన్ అసమర్థ పాలన కారణంగా పోలవరం ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించిన డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని విమర్శించారు. ఫలితంగా ఆర్థిక భారం పెరిగింది. నేడు దానిని తిరిగి నిర్మించేందుకు వెయ్యి కోట్ల రూపాయల అదనపు వ్యయం అవుతోందన్నారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ఎత్తును 41.15 మీటర్లని చెప్పి అణువణువునా అన్యాయం చేసింది, రివర్స్ టెండరింగు అని రూ. 600 కోట్లు ఆదా చేసానని చెప్పి పోలవరాన్ని ముంచేసి రాష్ట్రంపై జగన్ మోయలేని భారం మోపాడని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. నీటిపారుదల రంగాన్నే కాకుండా జగన్ 5 ఏళ్ళ పాలనలో అన్ని రంగాల ప్రగతి పాతాళం వైపు పరుగులు తీసిందని, ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చుప్ అన్నట్లుగా జగన్ అరాచక పాలనలో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పెంచావు. అద్దదారులు తొక్కావు. ఆంధ్రుల జీవన స్థితిగతులను అస్తవ్యస్తం చేసిన జగన్‌ను తెలుగు ప్రజలు ఎప్పటికీ క్షమించబోరని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

**చేతకాక చంద్రబాబుపై విమర్శలా**

బటన్ నొక్కడమే బ్రహ్మాండమైతే, ప్రజలు జగన్‌కు ఎందుకు బ్రహ్మరథం పట్టలేదని ప్రశ్నించారు. ఘోర పరాజయానికి, రాజకీయ పతనానికి కారణాలు విశ్లేషించుకో, ఓటమి నుండి పాఠాలు నేర్చుకో. అంతే తప్ప నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, పరిపాలనా దక్షత గల సీఎం చంద్రబాబుపై విమర్శలు చేస్తే సహించేది లేదని మంత్రి నిమ్మల అన్నారు. జగన్ పాలనతో విసిగిపోయిన జనం.. నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ వంటి గొప్ప నేతల మేలు కలయికగా ఏర్పడ్డ కూటమికి అఖండ విజయం చేకూర్చారన్నారు. ఈ అఖండ విజయం ఆంధ్రుల సమష్టి నిర్ణయం అని తెలుసుకో. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఆంధ్రులపై విమర్శలు చేసినట్లేనని మంత్రి నిమ్మల అన్నారు.

# మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారం



- ఎయిమ్స్ డైరెక్టర్‌కు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ హామీ
- మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన డైరెక్టర్ శాంతాసింగ్

అమరావతి (చైతన్యరథం): ప్రతిష్ఠాత్మక మంగళగిరి ఎయిమ్స్‌ను దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలంది స్తుందని నూతన ఎయిమ్స్ డైరెక్టర్ ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్‌కు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ హామీ ఇచ్చారు. శుక్రవారంనాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రి సత్యకుమార్‌ని ఎయిమ్స్ డైరెక్టర్ శాంతాసింగ్ మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భౌగోళికంగా మంగళగిరిలోని సుందరమైన, ఆహ్లాదభరితమైన కొండల నడుమ ఎయిమ్స్‌ను కేంద్రప్రభుత్వం నెలకొల్పిందన్నారు. 2018లో ప్రారంభమైన దీనికి గత ప్రభుత్వ హయాంలో మంచినీటి సౌకర్యాన్ని కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరించిందని, అలాగే ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాను కూడా కల్పించిందన్నారు. 183 ఎకరాల్లో ఏర్పాటైన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు స్థలం లేనందున, కొలనుకొండలో 10 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే ఆదేశాలిచ్చారన్నారు. త్వరి తగతిన ట్రామాకేర్ సెంటర్‌ను నిర్మిం చేందుకు చర్యలు తీసుకోవాలని,అలాగే 965 పడకల ఆసుపత్రిగా మంజూరైన ఎయిమ్స్‌లో ప్రస్తుతం 650 పడకలు న్నాయని, విస్తరణకు తగు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ శాంతాసింగ్‌కు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి భవిష్యత్తులో అన్ని విధాలా సహకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

అమరావతి (చైతన్యరథం): ఈనెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. 24న ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 28న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశముంది. అసెంబ్లీ సమావేశాలు 15 పనిదినాలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు జరపాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు మంత్రులు పూర్తి స్థాయి సబ్జెక్టుతో హాజరు కావాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



*విజయవాడ కానూరుకు చెందిన గుమ్మడి నాగేశ్వరరావు అన్న క్యాంటీన్‌కు శుక్రవారం రూ.5 లక్షల విరాళమిచ్చారు. సీఎం చంద్రబాబును కుటుంబీకులతో కలిసి రూ.5 లక్షల చెక్కును అందించారు. నాగేశ్వరరావు దాతృత్వాన్ని సీఎం చంద్రబాబు అభినందించారు.*



# సీఎంను కలిసిన శాప్ ఛైర్మన్

## క్రీడాప్రోత్సాహకాల విడుదలపై కృతజ్ఞతలు

విజయవాడ (చైతన్య రథం): ఏపీ సెక్రటేరియట్‌లో సీఎం నారా చంద్రబాబునాయుడిని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీ క్రీడాభివృద్ధికి సంబంధించిన పలు క్రీడాంశాలపై సీఎంతో చర్చించారు. గత ఐదేళ్లుగా పెండింగ్‌లోవున్న క్రీడా ప్రోత్సాహకాలను విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే వచ్చే బడ్జెట్‌లో క్రీడల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు సీఎంకు విజ్ఞప్తిచేశారు. రాష్ట్ర క్రీడాభివృద్ధికి దోహదపడే పలు ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. నిర్దిష్టమైన ప్రణాళికలను సిద్ధంచేస్తే త్వరలోనే అధ్యయనం చేసి కార్యాచరణకు చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు రవినాయుడు వెల్లడించారు.

# ఎమ్మెల్సీగా ఆలపాటి విజయం లాంఛనమే

## - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

గుంటూరు(చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించడం లాంఛనమేనని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉద్ఘాటించారు. శుక్రవారం ఎమ్మెల్సీ నామినేషన్ సందర్భంగా గుంటూరులోని ఆలపాటి నివాసానికి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి వెళ్లిన మంత్రి గొట్టిపాటి.. ఆలపాటికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు సాగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆలపాటిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మరో మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ



సందర్భంగా పేర్కొన్నారు. మంత్రులు ఇరువురూ ఆలపాటితో ముచ్చటిస్తున్న సమయంలో కూటమి నేత వంగవీటి రాధ అక్కడకువచ్చారు. తాజా రాజకీయ పరిస్థితులపై వీరంతా కొద్ది సమయం చర్చించారు. వంగవీటి రాధ కూడా ఆలపాటికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

# ఒంగోలు పోలీసుల ముందుకు రాంగోపాల్ వర్మ

ఒంగోలు (చైతన్యరథం): సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు, అనుచిత వ్యాఖ్యల కేసులో దర్శకుడు రాంగోపాల్ వర్మ శుక్రవారం ఒంగోలు పోలీసుల ఎదుట హాజరయ్యారు. ఆయనను ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీకాంత్‌బాబు తొమ్మిది గంటలపాటు ప్రశ్నించి, మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని చెప్పారు. గత ఎన్నికలకు ముందు వైకాపాకు అనుకూలంగా 'వ్యూహం' చిత్రాన్ని రాంగోపాల్ వర్మ రూపొందించారు. ప్రచార సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు, ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ వ్యక్తిత్వాలను కించపరిచేలా ఎక్స్‌లో పెట్టిన పోస్టులపై మద్దిపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎం.రామలింగం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

**వర్మకు సీఐడీ పోలీసుల నోటీసులు**

ఈనెల 10న గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి విచారణకు హాజరవ్వాలని రామ్ గోపాల్ వర్మకు సీఐడీ పోలీసులు నోటీసులు జారీచేశారు. కులాలను రెచ్చగొట్టేలా వర్మ యూట్యూబ్‌లో వీడియోలు పోస్ట్ చేశారని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ ఫిర్యాదుతో గత ఏడాది నవంబర్ 29న సీఐడీ కేసు నమోదు చేసింది.

# ఏపీకి రావాల్సిన నిధులు ఇవ్వండి

## - కేంద్ర మంత్రి వీరేంద్రకుమార్‌కు మంత్రి డోలా వినతి

ఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాలసిన నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు. శుక్రవారం నాడు ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్, సహాయ మంత్రి రామ్‌దాస్ అథవాలేతో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమావేశమయ్యారు.







ఈ సందర్భంగా... P.M.AJAY ఆదర్శ గ్రామ్ స్కీం కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన 526 గ్రామాలకు రూ.110 కోట్లు విడుదల చేయాలని మంత్రి డోలా కోరారు. 75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ. 245 కోట్లు,ప్రా.వీ.ాజీూ కింద డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.193 కోట్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం నిధులు రూ.95.84 కోట్లు విడుదల చేయాలని కోరారు. దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టల్స్ నిర్మించాలని, 23 ఏళ్ళు దాటిన దివ్యాంగులకు వసతి గృహాల్లో ఉండేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని కేంద్ర మంత్రులను మంత్రి డోలా కోరారు. వీటన్నింటికి కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌కు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు.

# క్రీడాప్రోత్సాహకాల విడుదల హర్షణీయం

## - శాప్ ఛైర్మన్ రవినాయుడిని కలిసిన పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు

విజయవాడ(చైతన్యరథం):రాష్ట్ర ప్రభుత్వం క్రీడాప్రోత్సాహకాల బకాయిలను విడుదల చేసి క్రీడాకారులను ఆర్థికంగా ఆదుకోవడం హర్షించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా క్రీడాప్రోత్సాహకాలు విడుదల చేసిన ఏపీ ప్రభుత్వానికి, ప్రోత్సాహకాల విడుదలకు కృషి చేసిన శాప్ ఛైర్మన్ రవినాయుడికి పారా స్పోర్ట్స్ క్రీడాకారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏపీ గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుతో కలిసి విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్‌ఛైర్మన్ రవినాయుడుని శుక్రవారం వారంతా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళుగా ప్రోత్సాహకాలు అందక పారా స్పోర్ట్స్ క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, శాప్ ఛైర్మన్ చొరవతో రూ.1.25 కోట్లు విడుదలవడం సంతోషదాయకమని గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు.



అనంతరం శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ క్రీడాకారుల భవిష్యత్తే ప్రభుత్వానికి ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ రామస్వామి, అసోసియేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

**యోగా క్రీడాకారిణికి శాప్ ఛైర్మన్ అభినందన**

విజయవాడకు చెందిన యోగా క్రీడాకారిణి కె.పూజిత విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్‌ఛైర్మన్ రవినాయుడిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఏడాది జనవరి 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ సింగపూర్‌లో జరిగిన 10వ ఏషియన్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో 4వ స్థానంలో నిలిచి నట్లు శాప్ ఛైర్మన్‌కు ఆమె వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి పూజితను శాప్ ఛైర్మన్ అభినందిస్తూ సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ప్రోత్సహించారు.

# ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శనీయం

## - బోత్సవానా ప్రభుత్వ సలహాదారు అర్బన్ బసిమా దబుత ప్రశంస

అమరావతి (చైతన్యరథం): ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శనీయమని ఆఫ్రికా దేశాల్లో ఒకటైన బోత్సవానా దేశ ప్రతినిధులు ప్రశంసించారు. బోత్సవానా దేశ ప్రభుత్వ సలహాదారు అర్బన్ బసిమా దబుతా శుక్రవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.దినేష్‌కుమార్ ఆయనకు స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనితీరు గురించి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకుందని, అటు ప్రభుత్వానికి, ఇటు పౌరులకు మధ్య ఈ సంస్థ ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య ఉన్న డేటాను అనుసంధానం చేసి ఒక డేటా




లేక్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలను మరింత సరళతరం చేయడంలో ఈ సంస్థ దోహదపడుతోందని వివరించారు. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్స్, తదితర సాంకేతిక సదుపాయాలన్నీ ఉపయోగించుకోవడానికి ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఒకే చోట అన్ని సేవలు సులభంగా పొందేలా ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్‌ను అందిస్తోందని చెప్పారు. ఇందులో ప్రస్తుతం 161 సేవలు అందిస్తున్నామని, తదుపరి అన్ని రకాల సేవలు ఇందులోనే పౌరులు పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బోత్సవానా ప్రభుత్వ సలహాదారు బసిమా దబుతా మాట్లాడుతూ ఆర్టీజీఎస్ పనితీరు గురించి విని తాము ఈ కేంద్రాన్ని సందర్శించి స్వయంగా దీని పని తీరు తెలుసుకోవాలని వచ్చామన్నారు. ఈ సంస్థ పనితీరు అద్భుతంగా, ఆదర్శనీయంగా ఉందని చెప్పారు. తమ దేశంలో కూడా పౌరులకు మెరుగైన సేవలందించేలా ఈ తరహా వ్యవస్థ ఏర్పాటు చేసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# నకిలీ డాక్యుమెంట్లతో జోగి అనుచరులు మోసం

- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితురాలి ఫిర్యాదు
- టీడీపీ అనుకూలమన్న సాకుతో పెన్షన్లు పీకేశారు
- న్యాయం చేయాలని నాయకులకు వినతిపత్రాలు
- అర్జీలు స్వీకరించిన పల్లా, సంధ్యారాణి, అనురాధ





మంగళగిరి(చైతన్యరథం):జోగి రమేష్ అనుచరులు ముక్కంటి నారాయణ, బత్తుల వెంకటయ్య, పవన్ నకిలీ డాక్యుమెంట్లతో తనకు స్థలాన్ని అమ్మి తన వద్ద డబ్బులు కొట్టేశారని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన బండారు పద్మ ఆవేదన వ్యక్తంచేసింది. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్ర మంలో ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. మోసగించిన వారిపై చర్యలు తీసుకుని తనకు రావాల్సిన డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ అర్జీలు స్వీకరించారు.

– తమకు గత టీడీపీ ప్రభుత్వంలోవచ్చే పెన్షన్‌ను వైసీపీ ప్రభుత్వంవచ్చాక అన్యాయంగా తొలగించిందని నంద్యాల జిల్లా బేతంచెర్లకు చెందిన డి.వెంకటస్వామి, రామస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. తాము టీడీపీ సానుకూలపరులమనే కారణంతోనే తొలగించి దివ్యాంగుడు, వృద్ధులైన తమను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని తెలిపారు. పింఛన్‌ను పునరుద్ధరించి ఆదుకోవాలని అర్జీ ఇచ్చారు.

– విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం చినకాడ గ్రామానికి చెందిన కిల్లాడ రాములమ్మ సమస్యను వివరిస్తూ కబ్జాదారుల ఆక్రమణలో ఉన్న తమ భూమిని సర్వే చేసి హద్దులు చూపించాలని వేడుకున్నారు. అధికారులు చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేసింది.

– ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం సింగపల్లి గ్రామంలో తాను కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయమంటే అధికారులు తిప్పుకుంటున్నారని.. సమస్యను పరిష్కరించి అధికారులు రిజిస్ట్రేషన్ చేసేలా చూడాలని పశ్చిమగోదావరి జిల్లా పసివెదల గ్రామానికి చెందిన బిక్కిన సీతారామయ్య విన్నవించుకున్నాడు.

– తన స్థలానికి దొంగ పట్టాలు పుట్టించి మంచు ఫణీంద్ర అనే ప్రభుత్వ ఉద్యోగి మచ్చు వెంకటేశ్వరరావు పేరుతో లోన్లు తీసుకున్నారని కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన కోనా పుణ్యకుమారి ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలిసి నిలదీస్తే ఒంటరి మహిళనైన తనపై దౌర్జన్యానికి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మోసానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని అభ్యర్థించింది.

– సర్వే నెంబర్ 244/1 లో ఉన్న డొంక దారిని కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని గుంటూరు జిల్లా తెనాలి మండలం బ్రిపాలెం గ్రామానికి చెందిన రైతులు ఫిర్యాదు చేశారు.దాంతో రైతుల పొలాలకు వెళ్లేందుకు దారిలేకుండా ఇబ్బందిగా మారుతుందని.. దయచేసి అధికారులు సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్క రించాలని ప్రాధేయపడ్డారు.

– ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా దాదాపు 1000 మంది పని చేస్తున్నామని.. తమకు గత ప్రభుత్వం జీతాలను నిలిపి ఇబ్బంది పెట్టిందని శ్రీకాకు ళం జిల్లా సంతబొమ్మాలికి చెందిన చల్లా జగ్గారావు తెలిపారు. తమకు రావాల్సిన జీతాలు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.

– ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుందన్న నమ్మకంతో తాను ఎం ఫార్మసీ చేరి పూర్తి చేశానని.. అయినా గత ప్రభుత్వం ఫీజు ఇవ్వలేదని గుంటూరు జిల్లా పిడు గురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన వల్లపు భాగ్యవతి ఆవేదన వ్యక్తం చేసింది. తనకు ఫీజు కట్టుకోలేని పరిస్థితి ఉందని.. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది.

– తనకు ప్రభుత్వం మంజూరు చేసిన డీ పట్టా భూమిని తోకల నీలకంఠేశ్వరరావు, తోకల నీలయ్యలకు ఆక్రమించుకున్నారని గుంటూరు జిల్లా అచ్చంపెట మండలం నిండుజర్ల గ్రామానికి చెందిన పిల్లగొర్ల నాగరత్నం ఫిర్యాదు చేశారు. వారి నుంచి తన భూమిని విడిపించాలని విజ్ఞప్తి చేశారు.

– జనరల్ వైద్య విద్యార్థులకు రూ.25000 స్టైఫండ్ ఇస్తూ తమకు మాత్రం రూ.7000వేలతో సరి పెడుతున్నారని ఏపీ వెటర్నీ స్టూడెంట్స్ అండ్ గ్రాడ్యుయేట్ అసోసియేషన్‌కు సంబంధించినపలువురు విద్యార్థులు తెలిపారు. దయచేసి తమకు కూడా ప్రభుత్వం రూ.25000వేలు స్టైఫండ్ ఇవ్వాలని అభ్యర్థించారు.









# విశాఖ కేంద్రంగా సౌత్‌కోస్ట్ రైల్వే జోన్

## - కేంద్ర కేబినెట్ ఆమోదం




ఢిల్లీ: విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ఈ కొత్త జోన్ ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేసింది. పోస్ట్ ఫ్యాక్టో కింద దీనికి అప్రూవల్ ఇచ్చినట్లు కేంద్రం ఈ సందర్భంగా వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న వాల్తేర్ డివిజన్ పేరును విశాఖపట్నం రైల్వే డివిజన్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. దాదాపు 410 కి.మీ పరిధిలో విశాఖపట్నం డివిజన్ ఏర్పాటు కానుంది. వాల్తేర్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలతో కొత్తగా రాయగడ రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి.. దీనిని ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోకి తీసుకురానుంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. స్కిల్ ఇండియా కోసం రూ.8,800 కోట్లు, పీఎం కౌశల్ వికాస్ యోజన 4.0కి రూ.6000 కోట్లు, జన్ శిక్షణ్ సంస్థాన్‌కు రూ.858 కోట్లు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. విశాఖ రైల్వే జోన్ పరిధులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ జోన్ పరిధిలోకి విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు వస్తాయని పేర్కొంది. విశాఖపట్నం డివిజన్ పరిధిలోకి 410 కిలోమీటర్లను చేర్చారు. ఇక కొండపల్లి, మోటుమర్రి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్ పరిధిలోకి మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.

విశాఖ రైల్వే డివిజన్ పరిధిలోకి వచ్చే లైన్లు ఇవే..

పలాస -విశాఖపట్నం-దువ్వాడ
కూనేరు – విజయనగరం
నౌపాడ జంక్షన్ – పర్లాఖిమిడి
బొబ్బిలి జంక్షన్ – సాలూరు
సింహాచలం నార్త్ – దువ్వాడ బైపాస్
వడ్లపూడి– దువ్వాడ
విశాఖ స్టీల్‌ప్లాంట్ –జగ్గయ్యపాలెం

మరోవైపు, వాల్తేర్ డివిజన్‌లోని కొత్తవలస–బచేలి, కూనేరు –తెరువలి జంక్షన్, సింగాపుర రోడ్–కోరాపుట్ జంక్షన్, పర్లాఖిమిడి –గునుపూర్ (దాదాపు 680 కి.మీల ) లైన్ల పరిధిలో రాయగడ కేంద్రంగా కొత్త రేల్వే డివిజన్ ఏర్పాటు.

# గుండెపోటు వచ్చిన గోల్డెన్ అవర్‌లో ఇంజక్షన్...

## • ప్రాంతీయ ఆస్పత్రిల్లో ఉచితంగా సరఫరా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్ (అమృత ఘడియలు) సద్వినియోగమైతే జీవితం నిలుస్తుంది. గ్రామీణులకు ఈ గోల్డెన్ అవర్ దాటడంతో ప్రాణాలొదుతున్న ఘటనలు అధికంగా ఉన్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి నుంచి గుండెపోటుకు గురైన సగటు వ్యక్తిని పట్టణ ప్రాంతాలకు తీసుకుని వెళ్లాలంటే కనీసం 2 గంటలు పడుతుంది. ఈ లోగా జరగరాని నష్టం జరుగుతుంది. ఈ ముప్పును తప్పించేందుకు తక్షణ వైద్యంగా జిల్లాలోని ప్రత్తిపాడుతో సహా పది గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో స్టెమీ కార్నర్లు అందుబాటులో ఉన్నాయి. బయట ఎంతో ఖరీదైన గుండె వైద్యం అత్యవసర పరిస్థితుల్లో గ్రామీణులకు ఉచితంగా అందడం పేదలకు 'ప్రాణ ప్రదం.

**ప్రాంతీయ ఆసుపత్రిలో గుండెకు భరోసా !**

గుండెపోటు వచ్చిన వారిని గంటలోగా నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకురాగలిగితే వైద్యులు ఈసీజీ తీసి రూ.45 వేల విలువ చేసే టెనెక్టెప్లెస్ ఇంజెక్షన్ ఉచితంగా వేసి ప్రాణాలు కాపాడతారు. ఈ ఆసుపత్రిలో ఇప్పటివరకు 32 మందికి ఈ ఇంజెక్షన్లు ఇచ్చి ప్రాణాపాయం నుంచి కాపాడగలిగారు. ఆసుపత్రిలో ఈ ఇంజెక్షన్లను నిల్వ ఉంచడంతోపాటు రెండు పడకలతో ప్రత్యేకంగా స్టెమ్ చికిత్స గదిని సిద్ధం చేశారు. గుండెపోటుకు గురైన వారిని తీసుకురాగానే ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి కేజీహెచ్లోని గుండెవైద్య నిపుణులకు వాట్సాప్లో వివరాలు పంపుతారు. అక్కడి వైద్యుల సూచన మేరకు ఇంజెక్షన్ వేయడం, అవసరమైన చికిత్స చేస్తామని ప్రాంతీయా సుపత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ సుధాశారద పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను వైద్యులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఛాతినొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండెదడ, స్పృహ కోల్పోవడం వంటివి గుండెపోటు లక్షణాలని చెప్పారు. ఎవరికైనా ఈ లక్షణాలు కనిపిస్తే 108కి ఫోన్ చేస్తే అంబులెన్స్ సిబ్బంది సమీపంలోని సామాజిక, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్తారన్నారు. సర్వజన, ఎన్టీఆర్ వైద్యసేవ గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో యాంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. డాక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.

**స్టెమీ.. వైద్య సేవ ఏవిధంగా అందిస్తారు!**

హృదయ ధమనులు మూసుకుపోతే సంభవించే గుండెపోటు.. స్టెమీ (ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్). సకాలంలో వైద్యం అందక ప్రాణాలు దక్కని తీరు గ్రామీణంలో ఎక్కువ. గుండె నొప్పితో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తికి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఏర్పాటు చేసిన స్టెమీ కార్నర్‌కు తరలించి గుండె కొట్టు కునేలా చేయడానికి డిఫిబ్రిలేటర్ (షాక్) ఇస్తారు. ఈసీజీ తదితర సత్వర పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందేవరకూ ఆరోగ్యం నిలకడగా ఉండేలా చేస్తారు. అత్యవసరమైతే టెనెక్టప్లేస్ ఇంజక్షన్ ఇస్తారు. అమృత ఘడియల్లో అందించే ఈ ఇంజక్షన్ ఖరీదు సుమారు రూ.45 వేలు. దీన్ని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుంది. ఏరియా ఆసుపత్రిలు, సీహెచ్సీల్లో ఈ ఇంజక్షన్లు అన్నివేళలా అందుబాటులో ఉంటాయి. కరోనా తర్వాత గుండె సంబంధ సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. గుండెపోటుకు సంబంధించిన ఏ లక్షణాలు కనిపించినా తక్షణమే ఆసుపత్రికి రావాలి. సత్వర వైద్యం ఉచితంగా పొందవచ్చు. సీహెచ్సీల్లో గుండెపోటుకు తక్షణ వైద్యసేవలు విషయమై ప్రజలకు అవగాహన కలిగిస్తున్నాం... ఆపత్క లంలో సంజీవనిగా పనిచేసే ఇంజక్షన్ గంటలోపే అందిస్తే ప్రాణాలు నిలుస్తాయని డాక్టర్లు చెబుతున్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌ను గెలిపిద్దాం



భీమవరం (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న పురస్కరించుకుని కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోట సీతామహాలక్ష్మి, నియోజవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. వీరవాసం మండలం నేలపోగులు గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. వీరవాసరం మండల నాయకులు పార్టీ మండల ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని, తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లిగూడెంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. బీజేపీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, అడబాల నారాయణమూర్తి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, గుండుమోగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన, టీడీపీ, బీజేపీ పెనుమంట్ర మండల అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జీల ముఖ్య నాయకులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి పది మంది పట్టభద్రుల ఓటర్లలకు ఒక కార్యకర్తను ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు పేరా బత్తుల రాజశేఖర్‌కు వేసేలా పట్టభద్రులను చైతన్యవంతం చేయాలని సూ చించారు. ఆచంట నియోజకవర్గం టీడీపీ పరి శీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు యార్ర వేణుగోపాల్ రాయుడు, జనసేన మండల అధ్యక్షుడు కోయ వెంకట్ కార్తీక్, బీజేపీ మండల అధ్యక్షుడు రవి, క్లస్టర్ ఇన్‌చార్జిలు, తదితరులు పాల్గొన్నారు. ఇరగవరం మండలం గోటేరు గ్రామంలో తణుకు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇన్‌ఛార్జి కిడారి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో, గణపవరం మండలం కొత్తపల్లి, సరిపల్లి గ్రామాల్లో గణపవరం మండల టీడీపీ ఈఅధికారి ప్రతినిధి కూనసాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల కరపత్రాలు ఇంటింటికి అందజేశారు.

# సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

శ్రీకాకుళం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక విశాఖ-ఏ కోలనీలో గల తన కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ వినతదులపై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్లు, కాలువల నిర్మాణం వంటి కనీస వసతులపై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం కృషి చేయాలి




తణుకు (చైతన్యరథం): కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ తణుకు నియోజకవర్గ పరిశీలకులు కిడారి శ్రావణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు అరిమిల్లి రాధకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంని గెలిపించాలని ప్రతి ఒక్క బూత్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జ్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ అలాగే సెక్షన్ ఇన్‌ఛార్జ్‌లు నాయకులతో కలసి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరును కలసి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వస్తున్నా పెట్టుబడులు, ఆర్థిక సంక్షోభంలో ఉన్నా సంక్షేమ పథకాలు అమలు గురించి ఓటర్లకు వివరించాలన్నారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై అందరూ సమన్వయంతో తణుకు నియోజకవర్గం నుండి అత్యధికంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయించే విధంగా ఓటర్లులను ప్రభావితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దాసరి శేషు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక గెలిచి బాబుకు బహుమతి ఇద్దాం

## • కార్యకర్తలకు మంత్రి నారాయణ దిశానిర్దేశం



కాకినాడ (చైతన్యరథం): ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్డీఏ నేతలతో కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణ శుక్రవారం ఉదయం భేటీ అయ్యారు. ఈ సమావేశానికి కాకినాడ జిల్లా ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్లు, ఎన్డీయే నాయకులు హాజరయ్యారు. ఎన్డీఏ అభ్యర్థి రాజశేఖర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. రాజశేఖర్‌ను గెలిపించి సీఎం చంద్రబాబునాయుడుకు బహుమతి ఇద్దామని సూచించారు. ఎమ్మెల్యేలు, నాయకులు తమ తమ తమ నియోజకవర్గాలలో పూర్తిస్థాయిలో ఓటింగ్ పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయగోదావరి జిల్లాలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో క్వీన్ స్వీప్ చేశామని.. మరోసారి ఆ ఫలితాలు రిపీట్ అవ్వాలని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలో మంచి ప్రభుత్వంగా నిరూపించుకుందని చెప్పుకొచ్చారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కోసం అనేక కంపెనీలను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను మరింతగా పట్టభద్రులలోకి తీసుకువెళ్లాలని నాయకులకు మంత్రి నారాయణ సూచించారు. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మంత్రులు కృషి చేస్తున్నారు. పలు సమావేశాలు నిర్వహిస్తూ నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ గెలుపు కోసం ఎన్డీఏ కూటమి నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రాడ్యుయేట్‌లను కలిసి రాజశేఖర్‌ను గెలిపించాల్సిందిగా కోరుతున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని కైవశం చేసుకోవడానికి తెలుగుదేశం- జనసేన- బీజేపీ కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కూటమి ప్రభుత్వం.. ఈ స్థానాన్ని గెలిపించే బాధ్యతలను జిల్లా నేతలకు, శ్రేణులకు అప్పగించింది. మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, నారాయణ పలు ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 3 లక్షలకు పైగా పట్టభద్రుల ఓట్లు ఉన్నాయి. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా షూరే అయ్యింది. ఈ నెల 3 నుంచి 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 8, 9 తేదీల్లో సెలవు దినాలు ఉన్నాయి. 11న నామినేషన్లను పరిశీలించనున్నారు. 13న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. ఈనెల 27 పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మార్చి 3న ఓట్లను లెక్కించనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ స్థానానికి పోలింగ్ జరగనుంది.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులను గెలిపించండి

**●కూటమి సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ళ పిలుపు**



మండపేట (చైతన్యరథం): ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మండపేట నియోజకవర్గం నుండే భారీ మెజారిటీ ఇచ్చే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే వేగుళ్ళ అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానకు అబ్జర్వర్‌గా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి రాజాన రమేష్, ముఖ్య అతిథులుగా మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ, బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు రెడ్డిఅనంతకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శాసనమండలిలో 48 ఎమ్మెల్సీలకు గాను కూటమి ఎమ్మెల్సీలు 10 మంది మాత్రమే ఉన్నారని, శాసన మండలిలో కూటమి మెజారిటీ రావాలంటే వచ్చిన ప్రతీ అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేసి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ... తనను ఏవిధంగా అయితే అత్యధిక మెజారిటీతో గెలిపించారో అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి మూడు పార్టీల నాయకులు కృషిచేయాలన్నారు. మండపేట నియోజకవర్గ పరిధిలో 7407 మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారన్నారు. నియోజకవర్గంలో 13 బూత్‌లు ఉన్నాయన్నారు. ప్రతీ 30 మంది ఓటర్లకు ఒకరికి బాధ్యత అప్పగించారన్నారు. గత ప్రభుత్వం ఏటా జాబ్‌కార్డు విడుదల చేస్తానని, మెగా డీఎస్సీ తీస్తామని యువతను మోసం చేశారన్నారు. రాబోయే రోజుల్లో దశల వారీగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖరంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ మాట్లాడుతూ... జిల్లాలోనే మండపేట నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలన్నారు. గత ఎన్నిక మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా కూటమి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషిచేయాలన్నారు. ప్రతీ ఓటరును పార్టీ శ్రేణులు నేరుగా కలసి ప్రచారం చెయ్యాలన్నారు. సోషల్ మీడియాను పెద్ద ఎత్తున వినియోగించుకోవాలన్నారు. అబ్జర్వర్ రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి రాజాన రమేష్ మాట్లాడుతూ... సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్‌గా తీసుకుని కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి కృషికి కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషిచేయాలన్నారు.

# పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటేయండి



రావులపాలెం (చైతన్యరథం): తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామ హైస్కూల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పట్టభద్రులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభ్యర్థించారు. వెదిరేశ్వరం గ్రామంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పోలుపర్తి వెంకట గణేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ... పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహనతో పాటు సేవాగుణం ఉన్న వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్‌ను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మనకి ఇచ్చారని తెలిపారు. పట్టభద్రుల సమస్యలపై తన గళాన్ని శాసన మండలిలో వినిపించే రాజశేఖర్‌ను అత్యధిక మెజారిటీ తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, గుత్తుల పట్టాభి రామారావు, పాలూరి సత్యానందం, జక్కంపూడి వెంకటస్వామి, సయ్యపురాజు రామకృష్ణంరాజు, తోటస్వామి, కాసా సాగర్, సరిపల్లి శ్రీనివాసరాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జీ, సాధనాల శ్రీను, చిట్టూరి శ్రీను, కొప్పిశెట్టి ప్రసాద్, దొడ్డిపట్ల నాగచంద్ర, కుడుపూడి గోవింద్, జాన్ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రేరేపిత కేసుల నుంచి ఇరిగేషన్ ఉద్యోగులకు ఉపశమనం



పాలకొల్లు (చైతన్యరథం): రాజకీయ కక్ష్య సాధింపులతో గత వైసీపీ ప్రభుత్వం ఇరిగేషన్ ఉద్యోగులపై అన్యాయంగా పెట్టిన విజిలెన్స్ కేసులను, విధించిన క్రమశిక్షణా చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు 2014-19 మధ్య జరిగిన నీరు-చెట్టు పనుల పెండింగ్ బిల్లులు, కాంట్రాక్టర్లు, ఉద్యోగుల ఇబ్బందులు, వారు అన్యాయానికి గురైన తీరును ప్రస్తావించారు. దీంతో ప్రభుత్వం స్పందించి విజిలెన్స్ కేసులు, విధించిన క్రమశిక్షణ చర్యలపై ఉపసంహరణ నిర్ణయం తీసుకుంది. 2014-19 మధ్యకాలంలో నీరు చెట్టు కింద సుమారు 750కు పైచిలుకు పనులకు వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సదరు కాంట్రాక్టర్లకు రాజకీయ రంగు పులిమి బిల్లులు చెల్లించలేదు. అంతటితో ఆగకుండా పార్టీలతో సంబంధం లేని ఆ పనులను పర్యవేక్షించిన సుమారు 386 మంది ఇరిగేషన్ ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ వారిని అష్టకష్టాలు పాల్జేసింది. వీళ్ళంతా తమకు జరిగిన అన్యాయాన్ని, చేయని తప్పులకు గత అయిదేళ్ళుగా వేల రూపాయలు ఖర్చుపెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్న తీరుని, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకురాగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి, కేబినెట్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో ప్రభుత్వం ఆకేసులను, క్రమశిక్షణా చర్యలను ఉపసంహరించుకుంది. దీంతో ఉపశమనం పొందిన ఇరిగేషన్ ఉద్యోగులు శుక్రవారం సాయంత్రం మంత్రి నిమ్మల రామానాయుడును కలసి కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటేయండి

**●ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పిలుపు**



కాకినాడ (చైతన్యరథం): తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కాకినాడ బార్ అసోసియేషన్ నందు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పట్టభద్రులను కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎన్డీయే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహనతో పాటు సేవాగుణం ఉన్న వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్‌ను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మనకి ఇచ్చారని, పట్టభద్రుల సమస్యలపై తన గళాన్ని శాసనమండలిలో వినిపించే రాజశేఖర్‌ను తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటి ప్రచారం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆదేశానుసారం హుకుంపేట గ్రామ పంచాయితీ నందు టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ యువ నాయకులు గోరంట్ల రవిరామ్ కిరణ్ నియోజకవర్గ పరిశీలకురాలు తెజోవతి టీడీపీ మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రాజమహేంద్రవరం రూరల్ మండలం టీడీపీ అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, జనసేన రూరల్ మండల అధ్యక్షులు చొప్ప చిన్నరావు, పిల్లా తనూజా, మద్ద మణి, గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్లి కూటమి ఉమ్మడి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, వెలమటి రామకృష్ణ, అల్లూరు నరసింహారావు, రత్నాకర్, అడబాల గోపాలకృష్ణ, గోపాలకృష్ణ, కోటిపల్లి శేఖర్, కంఠం రవికుమార్, యార్లగడ్డ వెంకన్న, కోటిపల్లి అమ్ములు, అనంతలక్ష్మి, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురంలో తీవ్ర ఉద్రిక్తత... రాళ్లు రువ్వుకున్న ఇరువర్గాలు



నరసాపురంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. పరిస్థితిని అదుపు చేసేందుకు ప్రయత్నించిన పోలీసులపై కూడా ఇరు వర్గాలు తిరగబడుతున్నాయి. నిన్న రాత్రి ఇరువర్గాల మధ్య చెలరేగిన వివాదం చిలికిచిలికి గాలివానలా మారి ఇప్పుడు పరస్పరం దాడులు చేసుకునే వరకు వెళ్లింది. ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అసలేం జరిగిందంటే.. దువ్వలో సూర్యాలయం దగ్గర భజన చేస్తున్న మహిళలపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. భక్తులు భజన చేస్తూంటే అగంతకులు వచ్చి మైక్ లాక్కున్నారని, మహిళలపై బీరు సీసాలతో దాడి చేసినా పోలీసు అధికారులు సరిగ్గా స్పందించలేదని దువ్వ ఎన్‌హెచ్‌పై భక్తులు నిరసన చేపట్టారు.ఈ ఘటనలో పోలీసుల తీరును ఖండిస్తూ బీజేపీ నేత తపన చౌదరి నిరసనలకు పిలుపునిచ్చారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేపట్టారు. ఒకరిని మాత్రమే అరెస్ట్ చేయడం దారుణమని బీజేపీ నేతలు ఆందోళన చేపట్టారు. మహిళ భక్తులపై దాడి చేసిన మిగిలిన వారిని కూడా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఐదేళ్ల విధ్వంసాన్ని చక్కదిద్దే బాటలోనే 7 నెలల పాలన

### ●కూటమి అభ్యర్థి ఆలపాటి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జీవీ



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో అయిదేళ్ల వైసీపీ పాలన, జగన్ చేసిన నష్టం, విధ్వంసం చక్కదిద్దేబాటలోనే కూటమి పాలన సాగుతోందని ప్రభుత్వచీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. గడిచిన 7 నెలలుగా అదే లక్ష్యంగా ఒక్కొక్క వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతూ వ స్తున్నారని తెలిపారు. అవి చేసుకుంటూనే అభివృద్ధి, సంక్షేమంలో ఏపీని దేశంలోనే తిరిగి మొదటి స్థానంలో నిలిపేందుకు చేస్తున్న కృషిలో ప్రజల మద్దతు కూడా ఎంతో కీలకమన్నారు. ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం గుంటూరు కలెక్టరేట్‌లో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలపాటికి అభినందనలు తెలిపిన చీఫ్‌విప్ జీవీ రూ.లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాలు వస్తున్న తరుణంలో ఆయన్ను గెలిపించడానికి పట్టభద్రులంతా చాలా సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు కూడా అభివృద్ధి చేసే ప్రభుత్వం వెంటే ఉన్నారని పేర్కొన్నారు. గతంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గతంలో మంత్రిగా, రైతు నాయకుడిగా, యువత నాయకుడిగా, విద్యార్థి దశ నుంచి కూడా నాయకత్వం బాధ్యతలు తీసుకుని అనేక సమస్యల పరిష్కారంలో ముందున్నారని.. అపార అనుభవం ఉన్నటువంటి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆ దిశగా ఎన్డీఏ కూటమిలోని పార్టీలు సమిష్టిగా కృషి చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, తెనాలి శ్రావణ్ కుమార్, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్, గల్లా మాధవి, నజీర్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### ●మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ



విజయవాడ (చైతన్యరథం): కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు పనిచేయాలని వెస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ పేర్కొన్నారు. గురునానక్ కాలనీలోని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కూటమి సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నేతలందరూ ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎన్నికల ప్రచార కర పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలిప్రాధాన్యత ఓటును ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వేసేలా చూడాలని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 10,000 మంది గ్రాడ్యు యేట్లు ఉన్నారని, వారంతా పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు వేసేలా చూడాలని కోరారు. వారి వివరాలు తెలుసుకుని ఉండాలన్నారు. దీని నిమిత్తం ప్రతి 30 మంది ఓటర్లకు ఒక పరిశీలకుడిని నియమించాలని ఎన్డీయే కూటమి నేతలకు సూచించారు. ఎన్డీయే కుటుంబ సభ్యులంతా పోలింగ్ పూర్తయ్యే వరకు సమన్వయంతో పనిచేసి పశ్చిమ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి వైపు నడవాలంటే, నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే యువతకి మంచి భవిష్యత్తు వుండాలంటే కూటమి మరింత బలపడాల్సిన అవసరం వుందన్నారు. కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్లి అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలని విస్తృత ప్రచారం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, జనసేన కార్పొరేటర్లు పిళ్లా రాజేష్, పెద్దబాబు, జనసేన నాయకులు లింగం శివప్రసాద్, బొమ్మ గోవింద ప్రసాద్, బిజెపి జిల్లా కార్యదర్శి బొగవల్లి శ్రీధర్ బాబు, బిజెపి కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర, బొల్లా విజయకుమార్, బిజెపి నాయకులు బొడ్డు నాగలక్ష్మి, శివకుమార్ పట్నాయక్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మరలా ముఖ్యమంత్రి కావడం కల్ల : మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి ఎంపికను రాష్ట్రమంతా ఆమోదించిందని, జగన్ మరలా ముఖ్యమంత్రి కావడం కల్ల అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం గుంటూరులో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీమంత్రి ప్రత్తిపాటి కలెక్టరేట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ యువజన విభాగం నాయకుడిగా తన రాజకీయప్రస్థానాన్ని ప్రారంభించి ప్రజాభిమానంతో మంత్రిగా ఎదిగారన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి ఆలపాటి అని, ఆయన గెలుపు నల్లేరుపై నడకేనని, పుల్లారావు తెలిపారు. రాజేంద్రప్రసాద్ భారీ మెజారిటీతో గెలవాలన్నదే తమ ఆకాంక్ష అని, 90శాతం పైగా ఓట్లు ఆయనకు పోలయ్యేలా చూడటమే తమ లక్ష్యమని పుల్లారావు స్పష్టం చేశారు. జగన్ ఒక్కఛాన్స్ అంటే ప్రజలు అవకాశమిచ్చారని, అదే చివరి అవకాశంగా చేజేతులా ఆయనే చేసుకున్నారని పుల్లారావు తెలిపారు. 2.0 చూస్తారు.... 30ఏళ్లు అధికారంలో ఉంటామంటూ, జగన్ పగటికలలు కంటున్నారని, ఆయన వాస్తవాలు విస్మరించి, మతిభ్రమించి మాట్లాడుతున్నట్లు ఉందన్నారు. ప్రజలు తనను 151 స్థానాల నుంచి 11కు ఎందుకు పరిమితం చేశారు... ప్రతిపక్షహోదా కూడా ఇవ్వకుండా ఎందుకు అవమానించారో జగన్మోహన్ రెడ్డే ఆలోచించుకోవాలన్నారు. తన ఐదేళ్ల పాలనపై ఆయనఒక్కసారైనా ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజలు.. కార్యకర్తలు.. నాయకులు తనను, తన పార్టీని ఎందుకు ఛీత్కరించారో ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి హితవుపలికారు. కూటమిప్రభుత్వ 8 నెలల పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని, చంద్రబాబు కష్టాన్ని అర్థం చేసుకున్నారని జగన్మోహన్‌రెడ్డికే అర్థంకావడం లేదని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి రూ.7లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని, 4లక్షలకు పైగా ఉద్యోగాలు లభిస్తాయని, ఈ విధంగా తాను ముఖ్యమంత్రిగా ఎన్ని పెట్టుబడులు, ఉద్యోగాలు తీసుకొచ్చాడో జగన్ తనను తాను ప్రశ్నించుకోవాలని పుల్లారావు సూచించారు. రాష్ట్ర, ప్రజల భవిష్యత్ కోసం చంద్రబాబు విరామం లేకుండా పనిచేస్తున్న తీరు ప్రజలకు అర్థమైనా, జగన్‌కు అర్థం కాకపోవడం బాధాకరమన్నారు.

## జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలతో అభివృద్ధికి ఆటంకం : ధారునాయక్



అమరావతి (చైతన్యరథం): గడచిన 7 నెలల్లో ఆరోగ్య శ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రియంబర్స్‌మెంట్ లాంటి గత జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22వేల కోట్లను, చంద్రబాబునాయుడు ప్రభుత్వం చెల్లించిందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానించారు. జగన్ పాలన వల్ల అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడింది, ఏడాదికి రూ.71 వేల కోట్ల అసలు, వడ్డీ చెల్లించాలని, ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారాయన్నారు. జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ.1.40 లక్షల కోట్లగా ఉన్నాయని, ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు జల్సాలకు ఖర్చు చేసి తినేశారన్నారు. గత ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి రూ. 8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. భూ కేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ కు అనుమతులు, ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి వడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారు. టిడిఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యం లో కూడా చేతివాటం చూపారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కిలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు.

## గన్నవరంలో ఎమ్మెల్సీ ఎన్నికల డోర్ టూ డోర్ ప్రచారం

గన్నవరం (చైతన్యరథం): రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గన్నవరం నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి నేతలు డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు ఆధ్వర్యంలో పలువురు కరపత్రాలు పంపిణీ చేసి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వడ్డానం హరిబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ళ సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం) శేషమాధవి, జనసేన నాయకులు రవివర్మ, జిల్లా అంగన్వాడీ అధ్యక్షులు పొదిలి లలిత, గన్నవరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడిపల్లి రమాదేవి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్ చేసే గ్లోబల్ ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితి లేదు : కొట్టేటి హనుమంతురావు

విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న రాష్ట్రాభివృద్ధి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేయటం చూసి ఓర్వలేక వైసీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ సూపర్ సిక్స్ పథకాలపై చేస్తున్న విష ప్రచారం మానుకోవాలి. జగన్‌కి సీఎం చంద్రబాబును విమర్శించే హక్కు లేదంటూ టీడీపీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు తీవ్రంగా మండిపడ్డారు. సీఎం చంద్రబాబుపై వైసీపీ నాయకుడు జగన్ చేసిన వ్యాఖ్యలపై ఖండిస్తూ శుక్రవారం గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టేటి హనుమంతురావు మాట్లాడుతూ పది లక్షల కోట్ల మేరకు రాష్ట్రం అప్పులమయం కావటానికి వైసీపీ జగన్ అసమర్థ పాలనే కారణమన్నారు. మోసాలు చేయటంలో, అబద్ధాలు చెప్పటంలో బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్‌కి సీఎం చంద్రబాబును విమర్శించే స్థాయి లేదన్నారు. మరో నాలుగున్నరేళ్ల తర్వాత జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుంది... తను



ముఖ్యమంత్రి అవుతానని జగన్ పగటి కలలు కనటం మాని వాస్తవం గ్రహించాలన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకే పరిమితమైన వైసీపీ... 2029లో 2 సీట్లకే పరిమితం అవుతుందన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకే ప్రజలు తప్పు తెలుసుకుని రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించుకున్నారన్నారు. జగన్‌కి ప్రజలు మరో అవకాశం ఇచ్చే పరిస్థితి లేదన్నారు. జగన్ చేసే గ్లోబల్ ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

మంత్రి నారా లోకేష్ సారధ్యంలో

# ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం

- డ్రాపౌట్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టండి
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల కేటాయింపు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



నెల్లూరు, చైతన్యరథం) : గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యా విధానం గందరగోళానికి గురైందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అనాలోచితంగా తీసుకువచ్చిన 117 జీవో ఉపసంహరణపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని వీపీఆర్ నివాసంలో విద్యాశాఖ అధికారులతో విద్యా ప్రగతి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలను ప్రతిపాదనలపై చర్చించారు. గత ప్రభుత్వంలో ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలకు వెనక్కి తీసుకొచ్చే విషయమై విద్యాశాఖ అధికారుల అభిప్రాయం కోరారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6-8 తరగతుల విద్యార్థుల సంఖ్య 30, అంతకంటే తక్కువగా ఉంటే సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి, దాన్ని ప్రాథమిక పాఠశాలగా మార్చాలని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు సూచించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలు శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్, బేసిక్ ప్రైమరీ స్కూల్, మోడల్ ప్రైమరీ స్కూల్‌ల విధి విధానాలపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావుతో, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డితో పాటు కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరు పేటకు సంబంధించిన మండల విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు.



# భూమి సమస్యలు పరిష్కరించండి పర్యాటకాభివృద్ధికి సహకరించండి

- అధికారులతో చర్చల్లో నూకసాని సూచన

ఒంగోలు, (చైతన్యరథం) : ప్రకాశం జిల్లాలోని భూ సమస్యలు, పర్యాటక పరమైన అంశాలపై ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ శుక్రవారం పలువురు అధికారులతో కలిసి చర్చలు జరిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్‌తో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. కలెక్టర్ కార్యాలయం లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జేసీ గోపాలకృష్ణ రోణంకి, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేష్‌ను కలిసి జిల్లాలో ఉన్న భూ సమస్యలు, తదితర సమస్యలపై, పర్యాటక అంశాలపై చర్చించారు. ఇద్దరు అధికారులు సానుకూలంగా స్పందించి భూమి సమస్యల పరిష్కారానికి పర్యాటకాభివృద్ధికి అవసరమైనంత సహకారం అందిస్తామన్నారు.



# యానాదిశెట్టి కాంస్య విగ్రహ శంకుస్థాపన

- పాల్గొన్న ఎమ్మెల్యేలు కావ్య, సురేష్

కావలి, చైతన్యరథం) : తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ కమిటీ శాశ్వత గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ చైర్మన్, కావలి ఏఎంసీ మాజీ చైర్మన్ స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి విగ్రహ శంకుస్థాపన మహెూత్సవంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. కావలిలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ సెంటర్ ప్రాంగణంలో మాగుంట పార్వతమ్మ రోడ్డులో శుక్రవారం గ్రంధి యానాదిశెట్టి కుటుంబ సభ్యులతో కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధి యానాదిశెట్టి అభిమానులు ఆర్యవైశ్య కుటుంబీకులు కూటమి నాయకులు ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

# చదువులతోనే పేదరికానికి చరమగీతం

- ఏపీ మోడల్ స్కూల్ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కాకర్ల

కలిగిరి, చైతన్యరథం) : రేపటి కాలానికి ముందడుగు నేటి బాలలేనని, శ్రద్ధగా చదివి లక్ష్యాన్ని చేదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం కలిగిరి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన 12వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ముందుగా ఘన స్వాగతం పలికారు. అనంతరం భరతనాట్యంతో విద్యార్థులను అధ్యాపకులను, ముఖ్య అతిథులను అబ్బురపరిచారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ ఏపీ మోడల్ స్కూల్స్ ఆదర్శ పాఠశాలలు, నవోదయ లాంటి ఎన్నో ఉత్తమ విద్యలను అందించే సూళ్లను నెలకొల్పడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి పంచాయతీ పరిధిలో ఎలిమెంటరీ స్కూల్, హై సూళ్లను ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు, గతంలో తల్లిదండ్రులకు ఇప్పటి తల్లిదండ్రులకు ఎంతో వ్యత్యాసం ఉందని విద్య పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధగా ఉన్నారన్నారు. వారి బిడ్డలను చదివించేందుకు తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. వారి కష్టాన్ని గ్రహించి కష్టమైనా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవంగా మెలుగుతో సమాజంలో జరుగుతున్న మంచిని



గ్రహించి చెడుకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి స్కూలు ప్రాంగణంలో భవనాల వరకు సీసీ రోడ్డు కావాలని ఎమ్మెల్యే గారిని అడిగిందే తనువుగా వెంటనే సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేశారని, ఇటువంటి ఎమ్మెల్యే మనకు దొరకడం మన అదృష్టం అంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం తరపున ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా ఎమ్మెల్యేతో ఫోటోలు సెల్ఫీలు దిగారు. గత సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన వారికి ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా మెమొంటోలను అందజేశారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, భాషిం నరసింహులు సర్పంచ్ వెంకటసుబ్బయ్య శ్రీనివాసులు బొల్లినేని రామారావు ఉషా మాలాద్రి చీమల తాతయ్య ఇతర నాయకులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు

# బాధాపురం తాగునీటి కష్టాలపై తక్షణ పరిష్కారం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, చైతన్యరథం) : దొనకొండ మండలం బాధాపురం గ్రామంలో గత కొద్ది రోజులుగా గ్రామస్తులు పడుతున్న తాగునీటి ఇబ్బందులపై తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తీవ్రంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. పైపులైన్‌ల లీకేజీల వల్ల గత కొద్ది రోజులుగా బాధాపురం గ్రామానికి తాగునీటి కష్టాలు ఎదురవుతున్నట్లు డాక్టర్ లక్ష్మీ దృష్టికి రావడంతో ఆమె తీవ్రంగా స్పందించారు. ఆర్డబ్ల్యూఎస్ డీఈ రామ్మోహన్‌తో, ఏఈ కిరణ్‌తో మాట్లాడారు. అక్కడ ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని, రెండు రోజుల్లో తాను ఆ గ్రామానికి వస్తానని బాధాపురంతో పాటు మండలంలో ఎక్కడా ప్రజలకు తాగునీటి సమస్య ఉండకూడదని ఆమె అధికారులను కోరారు. దీనిపై స్పందించిన అధికారులు ఒకటి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని, మరుసటి రోజు నుండి తాగునీటకి ఇబ్బంది లేకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు లక్ష్మీ తెలిపారు. దర్శి నియోజకవర్గంలో ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఎదురైతే తక్షణమే తెలియజేయాలని కూడా కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తతో ఉండి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రానున్న వేసవి కాలంలో దర్శి పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కలెక్టంను అదేవిధంగా సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కోరినట్లు కూడా డాక్టర్ లక్ష్మీ వివరించారు. అయితే ప్రజలు కూడా సహకరించి తాగునీటి పైపులను ధ్వంసం చేయవద్దని అలా చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కూడా ఆమె హెచ్చరించారు. ప్రజలకు సకాలంలో తాగునీరు అందాలంటే ఎక్కడా కూడా వాటర్ లీకేజీ లేకుండా నీటి వృధా జరగకుండా చూడాలని ఆమె సూచించారు.



# నేరాల అడ్డా వైసీపీ గడ్డ

- ఒక నేరంపై ఆరా తీస్తే మరో నేరం షురూ
- ఏమిటో ఈ విడ్డూరం.. అరికట్టడమే పరిష్కారం

అమరావతి, (చైతన్యరథం): రాష్ట్రంలో వింత పరిస్థితి నెలకొందిమాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమాలపై విచారణ జరుగుతుంటే ఆ కేసుకు సంబంధించిన పత్రాలు కోర్టులోనే దొంగిలించారు. పెద్దిరెడ్డి భూమాఫియాపై దర్యాప్తు జరుగుతుంటే, దానికి సంబంధించిన పత్రాలు ఉన్న గది కూడా అగ్నికి ఆహుతి అయింది. జగన్ లిక్కర్ మాఫియాపై ఉదయం సిట్ వేస్తే, సాయంత్రం తాడేపల్లి ప్యాలెస్ తగలబడింది. వైసిపి గజదొంగల దోపిడీపై విచారణ ప్రారంభమైతే చాలు.. మరో నేరమో, అగ్ని ప్రమాదమో సంభవిస్తుంది. లేదా మరో అనుమానాస్పద మరణం నమోదు అవుతోంది. ఉపేక్షిస్తే వైసీపీకి ఆగడాలకు నేరాలే ఆయుధాలుగా మారే ప్రమాదముందని కఠినంగా అరికట్టడమే పరిష్కారమని టీడీపీ శ్రేణులే కాదు సామాన్య ప్రజలు కూడా భావిస్తున్నారని చెబుతున్నారు.



పాకాల మండలంలో మహిళలతో శుక్రవారం జరిగిన ముఖాముఖీలో పాల్గొన్న టీడీపీ నేత పులవర్తి సుధారెడ్డి

# లాభసాటి వ్యవసాయం.. సీఎం చంద్రబాబు సంకల్పం



◆ రైతు బాగుంటేనే దేశ ప్రగతి సాధ్యం
◆ సాగులో నూతన సాంకేతిక విధానాలతో రైతులకు లాభాలు
◆ కాలానుగుణంగా పంటలు సాగు చేయండి
◆ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పష్టీకరణ
◆ వ్యవసాయంలో రైతులకు పూర్వవైభవం.. కూటమి ప్రభుత్వ ధ్యేయం: మాజీ మంత్రి పల్లె



పుట్టపర్తి (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. నల్లమాడ మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తిదారుల సమైక్య ఆధ్వర్యంలో రూ. 15 లక్షలతో నిర్మించిన వ్యవసాయ గోదామును శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూరరెడ్డి మాట్లాడుతూ, మన దేశంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని మన పూర్వీకులు చెప్పిన మాటలు అక్షర సత్యం అన్నారు. నేటి పరిస్థితుల్లో వ్యవసాయం చేయడానికి ఎక్కువ మంది రైతులు మక్కువ చూపడం లేదని అందుకు కారణం పంటల సాగులో పెట్టుబడి విపరీతంగా ఖర్చులు పెరగడం వల్ల దేశంలో సాగు బాగా తగ్గిందని అన్నారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుతో వినూత్న వ్యవసాయ విధానాలకు శ్రీకారం చుట్టడంతో కొంతవరకు సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. నల్లమాడ మండలంలో ఏర్పాటైన వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమాఖ్య ఆధ్వర్యంలో స్థాపించిన ఈ సమైక్య అతి తక్కువ కాలంలోనే సుమారు రూ.7 కోట్ల మార్కెటింగ్ చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సమైక్య ద్వారా సుమారు రూ.16 లక్షలు లాభాలు సాధించిందంటే వారు వ్యవసాయ విధానంలో నూతన సాంకేతిక విధానాలతో సాధించిన విజయాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఇలాంటి రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఎక్కువగా ఏర్పాటు చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని అందుకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రాయితీతో డ్రిప్పు , స్పింకర్లు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలను అందజేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ సంఘాల ద్వారా రైతులకు మరింత తక్కువతో డ్రిప్పు స్ప్రింకర్లు, విత్తనాలు, ఎరువులు అందించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా నేరుగా డ్రోన్ల ద్వారా పంటలకు పిచికారి చేసేందుకు ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు అద్దెకిచ్చే ఏర్పాటు కూడా జరుగుతోందని ఎమ్మెల్యే సింధూరరెడ్డి తెలిపారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో ఎక్కువ మంది రైతులు పంటలు సాగు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు రైతు అంటే వారి మగపిల్లలకు ఆడబిడ్డను ఇచ్చేందుకు ఎవరు ముందుకు రావడం లేదని, ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయ రైతాంగం ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతాంగంపై ప్రత్యేక దృష్టిసారించారని గుర్తు చేశారు . రైతే దేశానికి రాజు అని సమాజంలో రైతుకు మంచి గౌరవం పెంచాలనే ఉద్దేశ్యంతో వచ్చే ఏప్రిల్ నుంచి రూ.20 వేలు రైతులకు పంట పెట్టుబడి సాయం కింద అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభసాటి పంటలు సాగు చేసే విధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులను సన్నద్ధం చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ విధానాలను అతి సులువుగా రైతులు ఉపయోగించుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఇలాంటి నూతన విధానాలను రైతులు అలవాటు చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో వ్యవసాయం కార్పొరేట్ రంగంగా మారే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేసుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని లభించే పంటలు చేయాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మైలేజ్ శంకర్, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు దొన్నికోట కేశవరెడ్డి, రమణ , టెంట్ కేశవరెడ్డి, బుట్టి నాగభూషణం, అబ్బాస్ ఖాన్, ప్రసాద్ రెడ్డి, సలాం ఖాన్, టీడీపీ కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కంటి చూపు పట్ల జాగ్రత్తలు తప్పనిసరి

◆ ప్రైవేటు ఆసుపత్రుల సేవలూ అవసరం
◆ హిమబిందు ఐ టెస్టింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్

ధర్మవరం (చైతన్యరథం): ప్రతిఒక్కరూ కంటి చూపు పట్ల తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. జనాభా రోజు రోజుకీ పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రైవేటు ఆసుపత్రుల సేవలు కూడా అవసరం ఉందన్నారు. ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హిమ బిందు ఐ టెస్టింగ్ సెంటర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, వైద్యులు పాల్గొన్నారు. టెస్టింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు. వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల వారు ప్రజల్ని వ్యాపార కోణంలో చూడవద్దన్నారు. డబ్బు ముఖ్యమే అయినప్పటికీ వైద్యులు సేవాభావంతో ఉండాలని ఆయన సూచించారు. కంటిచూపు విషయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు సెల్‌ఫోన్లకు అలవాటు పడి.. కంటిచూపు దెబ్బతినేలా చేసుకుంటున్నారని, ఈ విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీరామ్ అన్నారు.

# రజకులకు ఆర్థికంగా చేయూతనందించాలి

◆ మంత్రి సవితకు రజక కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ సావిత్రి వినతి



ఆదోని (చైతన్యరథం): రాష్ట్రంలో రజక వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనందించేలా తోడ్పాటు అందించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు వినతిపత్రం అందించినట్లు ఆదోనికి చెందిన రజక కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ సావిత్రి శుక్రవారం తెలిపారు. విజయవాడ గొల్లపూడిలోని బీసీ భవన్ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్ల సమావేశంలో రజక వృత్తిదారుల సమస్యలపై ప్రస్తావించడం జరిగిందన్నారు. అధునిక దోభిఘాట్ల నిర్మాణాలకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ఇందుకు రాష్ట్ర మంత్రి సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు.

# గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తా: ఎమ్మెల్యే పార్థసారధి



ఆదోని (చైతన్యరథం):ఆదోని మండలం దిబ్బనకల్లు గ్రామంలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పర్యటించారు. నీకోసం - మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కలియతిరిగి, అక్కడవారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు అందిస్తానని, కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పై పూర్తిగా దృష్టిసారించిందని అన్నారు. ప్రధానంగా రహదారులు, తాగునీటి సమస్యలు , వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు.

# ఏపీజీబీ అభివృద్ధికి సహకరించండి

◆ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్ పిలుపు

కలసపాడు (చైతన్యరథం): ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అభివృద్ధికి అధికారులు, ఖాతాదారులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కడప, అన్నమయ్య జిల్లాల ఏపీజీబీ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్ స్వారో తెలిపారు. శుక్రవారం ఆయన కలసపాడు, ఎగువరామాపురం ఏపీజీబీ బ్యాంకులను పరిశీలించారు. అధికారులు, ఖాతాదారులు, వెలుగు సిబ్బంది, బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప, అన్నమయ్య జిల్లాల్లోని 51 శాఖల్లో 2024 డిసెంబర్ నాటికి రూ. 4,374 కోట్ల వ్యాపారం నమోదు చేశామన్నారు. కలసపాడులో ఖాతాదారుల సహకారంతో రూ. 109 కోట్ల వ్యాపారం జరిగిందన్నారు.

# రైతుల అభ్యున్నతి కోసమే గోకులాలు

◆ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి

ఒంటిమిట్ట (చైతన్యరథం): కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామంలో శుక్రవారం మినీ గోకులంను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చింతగింజల సుబ్రహ్మణ్యం, పాలుకూరి దత్తాత్రేయులు, రెబల్ దిలీప్ కుమార్, ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, గద్దె నాగార్జున, పత్తి కృష్ణ, కడప మౌలాలి, కృష్ణారెడ్డి, పివి రమణ, ఎంవి రమణ, బిల్లా హరిబాబు, సుబ్బారెడ్డి, లేబాక సర్పంచ్ లంకయ్య గారి నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, కార్యకర్తలు, అధికారులు ఎంపీడీవో ప్రసాద్, ఏపీవో శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.



# స్కూల్ డేస్‌లో నా చేతి రాత బాగుండేది కాదు..

◆విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్న మోడీ

◆ఉత్సాహంగా సాగిన 'పరీక్షా పే చర్చా'

న్యూఢిల్లీ: విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వినూత్న శైలిలో వారితో శుక్రవారం ముఖాముఖీ సంభాషించారు. పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, వత్తిడి, ఆందోళనకు సంబంధించి విద్యార్థులతో ఆయన ముచ్చటించి వారిలో ఉత్సాహాన్ని, ఆత్మస్థయిర్యాన్ని నింపారు. తన స్కూల్ డేస్‌లో ఎదురైన అనుభవాలను వారితో పంచుకున్నారు. 'పరీక్షా పే చర్చా' ఎనిమిదో ఎడిషన్‌లో భాగంగా ఢిల్లీలోని సుందర్ నర్సరీ విద్యార్థులతో మోడీ సంభాషించారు.

ప్రధాన మంత్రి తన స్కూల్ రోజుల్లో ఎదురైన కొన్ని అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. "నేను స్కూలులో చదువుతున్నప్పుడు నా చేతిరాత (హ్యాండ్ రైటింగ్) మెరుగుపరచేందుకు టీచర్లు చాలా కృషి చేశారు. టీచర్లు చేతిరాతలో నిపుణులే కానీ నేను అంతగా కాదు" అని



మోదీ నవ్వుతూ చెప్పారు. ప్రధానితో సమావేశం కావడం పట్ల విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఒక ప్రధానితో మాట్లాడుతున్నట్టు తమకు అనిపించలేదని, ఆయన ఒక స్నేహితుడిగా తమతో సంభాషించారని విద్యార్థులు చెప్పారు. కేరళ, పంజాబ్, బీహార్, త్రిపుర సహా పలు రాష్ట్రాల విద్యార్థులతో మోడీతో ముఖాముఖీలో పాల్గొన్నారు.

ఒక విద్యార్థి తన 'దిల్ కా బాత్' చెప్పేందుకు ఎక్స్‌ప్రెస్‌లో వచ్చానని చెప్పడంతో మోదీ తడుముకోకుండా సమాధానం ఇచ్చారు. "నేను నా మనసులో మాటలా చెబుతాను. నువ్వు నీ 'దిల్ కే బాత్' చెప్పు" అన్నారు. విద్యార్థులకు ప్రధాని విలువైన సూచనలు ఇస్తూ, పరీక్షలు వస్తున్నాయని ఎలాంటి ఆందోళన లేకుండా బాగా పరీక్షలు రాయాలన్నారు.

ఈ ఏడాది 'పరీక్షా పే చర్చా' వినూత్న రీతిలో నిర్వహిస్తున్నారు. బోర్డు పరీక్షల్లో కూర్చునే విద్యార్థులతో మరికొందరు ప్రముఖులు కూడా ముఖాముఖీ ముచ్చటిస్తున్నారు. వీరిలో దీపికా పదుకొనే, మేరీ కోమ్, అవని లేఖరా, రుజుట దివేకర్, సోనాలి సబర్వాల్, ఫుడ్‌ఫార్మర్, విక్రాంత్ మస్సే, భూమి పెడ్నేకర్, టెక్నికల్ గురూజీ, రాధికా గుప్తా తదితరులు విద్యార్థుల సాధికారతా జర్నీలో పాలుపంచుకుంటున్నారు.

ఇదిలావుండగా విద్యార్థులతో ప్రధాని మోడీ ఏటా ముఖాముఖీ జరిపే ఈ ఈవెంట్‌ను టౌన్ హాల్ ఫార్మెట్‌లో భారత్ మండపంలో స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులతో సంభాషించిన 'పరీక్షా పే చర్చా' 8వ ఎడిషన్ ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది.



చైనా విడిభాగాల వినియోగంతో ముప్పు

# ఆ డ్రోన్లు మాకొద్దు

◆మూడు కాంట్రాక్టుల రద్దు

న్యూఢిల్లీ: రక్షణ రంగంలో చైనా తయారీ విడిభాగాల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా బీజింగ్ నుంచి దిగుమతి చేసుకొన్న విడిభాగాలను వాడుతున్నట్లు గుర్తించిన కంపెనీలకు కేటాయించిన 3 కాంట్రాక్టులను రద్దు చేసుకొంది. సాయుధ దళాల రవాణా అవసరాల నిమిత్తం మొత్తం 400 డ్రోన్లను తయారుచేయాల్సి ఉంది. ఇప్పటికే ప్రభుత్వం డ్రోన్లలో చైనా విడిభాగాలు, ఎలక్ట్రానిక్స్ వాడకుండా పర్యవేక్షించేందుకు ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. తాజాగా రద్దు చేసిన కాంట్రాక్టుల్లో 200 మీడియం ఆల్టిట్యూడ్ డ్రోన్లు, 100 హెవీ వెయిట్ లాజిస్టిక్ డ్రోన్లు ఉన్నాయి. వీటి మొత్తం విలువ రూ.230 కోట్లు. 2023లో సైన్యం అత్యవసర వినియోగం కోసం చెన్నైకి చెందిన ఓ కంపెనీతో వీటికి సంబంధించిన కాంట్రాక్టుపై సంతకం చేసింది.

ఈ డ్రోన్లను ప్రాథమికంగా చైనాతో 3,488 కిలోమీటర్ల మేరకు ఉన్న వాస్తవాధీన రేఖ వెంట మోహరించనున్నారు. "దురదృష్టవశాత్తూ కొన్ని భారతీయ కంపెనీలు కొన్ని విడిభాగాలు, ఎలక్ట్రానిక్స్‌ను చైనా నుంచి దిగుమతి చేసుకొని సైన్యం కోసం తయారుచేసే డ్రోన్లలో వాడుతున్నాయి. ఇది ప్రధానంగా సైబర్ సెక్యూరిటీకి, డేటా రక్షణకు ముప్పుగా మారడంతో పాటు.. దళాల కార్యకలాపాల్లో గోప్యత కూడా లేకుండా పోతుంది. శత్రువులు జామింగ్ సాయంతో మన డ్రోన్లను సీజ్.. లేదా సాఫ్ట్ కిల్ చేయగలుగుతారు. అంతేకాదు వారు వాడే ఎలక్ట్రానిక్స్ బ్యాక్ డోర్ కూడా ఉండే అవకాశం ఉంది. అవి మన సెక్యూరిటీ ప్రొటెక్షన్లను బైపాస్ చేయగలవు" అని రక్షణ శాఖకు చెందిన కొన్ని వర్గాలు పేర్కొన్నాయి.

చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో నిఘా, పహారా తదితర మిషన్ల సమయంలో కొన్ని డ్రోన్లు విఫలం కావడంతో.. అత్యవసరంగా ఈ చర్యలు చేపట్టాల్సి వచ్చింది. గతేడాది ఆగస్టులో రాజౌరీ సెక్టార్‌లో మోహరించిన ఇన్‌ఫాంట్రీ దళం కొన్ని డ్రోన్లను ప్రయోగించగా అవి దారి మళ్లి పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కూలాయి. ఆ ఘటనపై దర్యాప్తు చేయగా.. దానిలో సాంకేతిక లోపం ఉన్నట్లు గుర్తించారు. దీంతో రక్షణశాఖ, సైన్యం డ్రోన్ల తయారీ, సర్టిఫికేషన్‌పై దృష్టిసారించింది. మరోవైపు ఫిక్కీ, సీఐఐ వంటి సంస్థలను కూడా అప్రమత్తం చేసింది.

# పీఎం మోడీ విదేశీ పర్యటన ఖరారు

◆10 నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్..

12, 13 తేదీల్లో అమెరికా

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో, 12, 13 తేదీల్లో అమెరికాలో మోడీ పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈనెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించనున్నారని మిస్త్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అవుతారని



సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ప్రధాని మోదీ భేటీ కాబోతున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ సుంకాల టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోడీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# మహా కుంభమేళాలో మళ్లీ అగ్నిప్రమాదం



ప్రయాగరాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో శుక్రవారం మళ్లీ అగ్నిప్రమాదం సంభవించింది. సెక్టార్-18 శంకరాచార్య మార్గంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో అక్కడ ఏర్పాటు చేసిన పలు టెంట్లు కాలిపోయాయి. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కాగా కుంభమేళా మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ఇది నాలుగోసారి.

40 కోట్ల మంది భక్తులు నదీ స్నానాలు

మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 40 కోట్ల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించారు. ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటల వరకూ 39.74 కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో స్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు.

# ఆప్ అధినేత కేజ్రీవాల్‌కు ఏసీబీ నోటీసు

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందురోజు ఢిల్లీలో హైడ్రామా చోటుచేసుకుంది. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ చేసిన ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌కు యాంటీ కరప్షన్ ఏజెన్సీ శుక్రవారం నోటీసులు ఇచ్చింది. ఆయన చేసిన ఆరోపణలపై ఆధారాలు చూపించాలని అందులో పేర్కొంది. తీవ్ర ఆరోపణలు చేసినందున వాటిపై ఏసీబీ తక్షణ దర్యాప్తు జరిపి ఏసీబీ నిజనిర్ధారణ చేయాల్సి ఉందని పేర్కొంది. శుక్రవారం వీలైన సమయంలో సమాచారం అందించి దర్యాప్తునకు సహకరించాలని కోరింది. కేజ్రీవాల్ చేసిన పోస్ట్‌పై నోటీసులో 5 ప్రశ్నలు సంధించింది.



-ట్వీట్ పోస్ట్ చేసింది మీరేనా? ఇంకెవరైనా పోస్ట్ చేశారా?

-16 మంది ఎమ్మెల్యేలకు డబ్బులు ఎర చూపారంటూ ట్వీట్‌లో పేర్కొంటున్న విషయంతో మీరు ఏకీభవిస్తారా?

-ఫోన్ కాల్ అందుకున్న ఆ 16 మంది అభ్యర్థులు ఎవరు?

-వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని అందించండి.

-మీరు, మీ పార్టీ సభ్యులు మీడియా/సోషల్ మీడియా వేదికగా చేసిన ఆరోపణలకు సంబంధించి సాక్ష్యాలు కానీ, ఇతర సమాచారం కానీ ఉంటే అందించండి.

# వందేభారత్‌లో అందరికీ అందుబాటులో ఆహారం

◆భారతీయ రైల్వే కొత్త సదుపాయం

న్యూఢిల్లీ: వందేభారత్ రైళ్లలో ప్రయాణీకులకు భారతీయ రైల్వే కొత్త సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. ఎవరైనా టికెట్ తీసుకునే సమయంలో ఫుడ్ ఆప్షన్ ఎంచుకోకపోయినా ప్రయాణ సమయంలో కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఆహారం అందుబాటును బట్టి సిబ్బంది ఆహారాన్ని అందజేస్తారని రైల్వే బోర్డు శుక్రవారం తెలిపింది. ఈ మేరకు ఐఆర్సీటీసీకి లేఖ రాసింది. టికెట్ బుక్ చేసుకున్నప్పుడు ఆహారం ఎంచుకోని వారికి, కరెంట్ బుకింగ్ ప్రయాణికులకు ఈ సదుపాయం ప్రయోజనకరంగా ఉండనుంది.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించడానికి టికెట్ తీసుకునేటప్పుడు ఆహారం అనేది ఆప్షనల్‌గా ఉంటుంది. కొందరు ప్రత్యామ్నాయాలు చూసుకోవచ్చన్న ఉద్దేశంతో ఫుడ్ ఆప్షన్‌ను తొలగిస్తుంటారు. అనుకోని కారణాల వల్ల అలా ఏర్పాటు చేసుకోవడంలో విఫలమైన సందర్భంలో రైళ్లలోనే డబ్బులిచ్చి కొందామన్నా.. ఆహారాన్ని ఇచ్చేందుకు సిబ్బంది నిరాకరిస్తున్నారు. డబ్బులు చెల్లించేందుకు ముందుకొచ్చినా తమకు ఆహారం ఇవ్వడం



లేదంటూ ఐఆర్సీటీసీకి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. ఈక్రమంలోనే కొత్త సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది. అలాగే రైళ్లలో అందించే ఆహారం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఐఆర్సీటీసీకి సూచించింది. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు రాత్రి 9 గంటల తర్వాత ట్రాలీల రూపంలో విక్రయాలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని లేఖలో కోరింది.

## క్షమాసావంత్‌కు ఎమర్జెన్సీ వీసా

# తిరస్కరించిన భారత్

అమెరికాలోని సియాటెల్‌లో ఉన్న భారత కాన్సులేట్‌లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఇండో అమెరికన్ నాయకురాలు క్షమా సావంత్‌కు అత్యవసర వీసా నిరాకరించడంతో ఆమె మద్దతుదారులు ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ శాంతిభద్రతల సమస్య నెలకొందని, వెంటనే స్థానిక అధికారులను పిలవాల్సి వచ్చిందని భారత కాన్సులేట్ వర్గాలు వెల్లడించాయి. "ఆఫీస్ సమయం ముగిసిన తర్వాత కొందరు వ్యక్తులు కాన్సులేట్ ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. వెళ్లిపోవాలని అనేకసార్లు సూచించినప్పటికీ.. వారు నిరాకరించారు. అంతేకాకుండా కాన్సులేట్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడంతోపాటు బెదిరింపులకు దిగారు. దీంతో శాంతి భద్రతల సమస్య తలెత్తింది" అని సియాటెల్‌లోని భారత కాన్సులేట్ పేర్కొంది. అయితే, ఎవరు ఈ చర్యకు పాల్పడ్డారనే విషయంపై ఎటువంటి



సమాచారం ఇవ్వలేదు.

ఇదే వ్యవహారంపై సియాటెల్ సిటీ కౌన్సిల్ మాజీ సభ్యురాలు క్షమా సావంత్ సామాజిక మాధ్యమంలో స్పందించారు. తిరస్కరణ జాబితాలో తన పేరుందని పేర్కొంటూ వీసా నిరాకరించారన్నారు. ఈ క్రమంలోనే మూడుసార్లు తన వీసా నిరాకరించినందుకు గల కారణాలు తెలపాలంటూ తన మద్దతుదారులతో కలిసి భారత కాన్సులేట్ ముందు శాంతియుతంగా నిరసన చేపట్టామన్నారు. ఇదిలావుంటే, క్షమా సావంత్‌కు భారత్ వీసా నిరాకరించడం ఇదే తొలిసారి కాదు. బెంగళూరులో ఉంటున్న ఆమె తల్లి దగ్గరకు వెళ్లేందుకు సావంత్ గతంలో ప్రయత్నించినప్పటికీ వీసా మంజూరు కాలేదు. కానీ, ఆమె భర్త కాల్విన్ ప్రీస్టుకు మాత్రం వీసా లభించింది.

# అమెరికాకు తడిసిమోపెడు!

**భారత్‌కు 104మంది వలసదారుల తరలింపు**



సాధారణంగా పౌర విమానాలతో పోలిస్తే సైనిక విమానాల నిర్వహణ ఖర్చు మూడురెట్లు ఎక్కువగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. గత బుధవారం అమెరికా ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సీ-17ఏ గ్లోబ్‌మాస్టర్ 3 విమానం..

డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రాగానే అక్రమ వలసదారులపై అమెరికా ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. తమ దేశంలోకి చట్టవ్యతిరేకంగా అడుగుపెట్టిన వారిని నిర్బంధించడమే గాక.. కొంత మందిని ప్రత్యేక సైనిక విమానాల్లో స్వదేశాలకు తరలిస్తోంది. ఇందుకోసం భారీగా ఖర్చు చేస్తోంది. అలా ఇటీవల కొంత మంది భారతీయులను కూడా వెనక్కి పంపింది. మరి వారికోసం అగ్రరాజ్యం వెచ్చించిన ఖర్చెంతో తెలుసా..?

104మంది వలసదారులను భారత్‌కు పంపించేందుకు అమెరికా 1 మిలియన్ డాలర్లకు పైనే ఖర్చు చేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.8.74 కోట్లకు పైమాటే..!

వలసదారులను తీసుకొని పంజాబ్‌లోని అమృత్‌సర్ ఎయిర్‌పోర్టులో దిగింది. ఈ విమానాన్ని 1995లో అగ్రరాజ్య వాయుసేనలో చేర్చారు. అప్పటినుంచి సైనిక బలగాలు, వాహనాలు, ఆయుధ సామగ్రి తరలింపునకు వీటిని ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా చేపట్టిన పలు సైనిక ఆపరేషన్లలోనూ ఈ విమానాన్ని వినియోగించారు.

గతంలో అక్రమ వలసదారుల తరలింపునకు అమెరికా ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కమర్షియల్ ఛార్టర్ విమానాలను ఉపయోగించేది. 2021నాటి గణాంకాల ప్రకారం.. ఆ ఛార్టర్ విమానాల ఖర్చు గంటకు 8,577 డాలర్లు (దాదాపు రూ.7.50లక్షలు)గా ఉండేది. అయితే, ఇప్పుడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ వలసదారుల తరలింపు కోసం తొలిసారిగా సైనిక విమానాలను వినియోగిస్తున్నారు.

యూఎస్ ఎయిర్ మొబిలిటీ కమాండ్ డేటా ప్రకారం.. ఒక్కో సీ-17 మిలిటరీ విమానం రవాణా నిర్వహణ వ్యయం గంటకు 28,562 డాలర్లు (దాదాపు రూ.24.98 లక్షల పైనే)గా ఉంది. కమర్షియల్ విమానాల మాదిరిగా కాకుండా సైనిక విమానాలు భిన్నమైన మార్గాల్లో వెళ్తుంటాయి. ఇతర దేశాల్లో గగనతల నిబంధనలు, మిలిటరీ బేస్‌లో ఇంధనం నింపుకోవడం ఇతరత్రా కారణాలతో వీటి ప్రయాణ మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. అందుకే, భారత వలసదారుల విమానం అమెరికా నుంచి బయల్దేరిన దాదాపు 43 గంటల తర్వాత అమృత్‌సర్‌లో దిగింది. ఈ గణాంకాలను బట్టి విమానం తిరుగు ప్రయాణాన్ని కూడా కలుపుకుంటే... వలసదారుల తరలింపునకు మొత్తంగా మిలియన్ డాలర్ల పైనే ఖర్చయినట్లు సదరు కథనాలు వివరించాయి. అంటే, ఒక్కో వలసదారుడిపై 10వేల డాలర్లకు (రూ.8.74లక్షలు) పైనే అమెరికా వెచ్చించినట్లయ్యింది.

## ఐరన్‌డోమ్‌లో మేమూ భాగస్వాములవుతాం

**కెనడా మంత్రి వెల్లడి**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఐరన్ డోమ్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ తయారీలో భాగస్వామి అయ్యేందుకు తాము కూడా సిద్ధపడుతున్నామని కెనడా మంత్రి బిల్ బ్లేయర్ వెల్లడించారు. ఆయన వాషింగ్టన్ పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత విలేకర్లతో మాట్లాడారు. "అమెరికాకు మేం అత్యంత కీలకమైన భాగస్వాములం. ఉత్తర అమెరికా పరిరక్షణ విషయంలో నాటో, నార్త్ అమెరికన్ ఏరోస్పేస్ డిఫెన్స్‌తో కలిసి పనిచేస్తున్నాం. దీనిలో మేం భాగస్వాములయ్యేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు. ఓ పక్క ట్రంప్ అధికారంలోకి రాగానే.. అమెరికా- కెనడా మధ్య విభేదాలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో తాజాగా మిలిటరీ సహకారం అంశం తెరపైకి రావడం విశేషం. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే అత్యాధునిక మిసైల్ డిఫెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అది బాలిస్టిక్, క్రూజ్, హైపర్సోనిక్ క్షిపణులను అడ్డుకొనేలా తయారు చేయాలని సూచించారు.

ఐరన్ డోమ్ వ్యవస్థను వాస్తవంగా ఇజ్రాయెల్ ఉపయోగిస్తుంది. ఇటీవల గాజా యుద్ధం వేళ వేలాది రాకెట్లను ఇది కూల్చివేసింది. 2011లో తొలిసారి దీనిని అందుబాటులోకి తెచ్చింది. ఇది దాదాపు 90శాతానికి పైగా కచ్చితత్వంతో గగనతల లక్ష్యాలను కూలుస్తుందని పేరుంది. ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ వివిధ దశల్లో పనిచేస్తుంది. ప్రధానంగా యారో-2, యారో-3 సిస్టమ్సును బాలిస్టిక్ క్షిపణుల్ని అడ్డుకొనేందుకు వినియోగిస్తారు. దీన్ని 100-200 కిలోమీటర్ల స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను ఎదుర్కొనేందుకు వాడతారు. అంతేకాక.. యుద్ధ విమానాలు, డ్రోన్లను కూల్చివేయడంలో ఐరన్డోమ్ కీలక పాత్ర పోషిస్తుంది.

# అలస్కాలో విమానం మిస్సింగ్

అమెరికాలోని అలస్కా మీదుగా ప్రయాణిస్తున్న ఓ విమానం జాడ గల్లంతైంది. దీనిలో దాదాపు 10మంది ప్రయాణికులున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ది అలస్కా పబ్లిక్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది.ఇది బేరింగ్ ఎయిర్ సంస్థకు చెందిన సెస్నా 208బీ గ్రాండ్ కారవాన్ మోడల్‌గా గుర్తించారు.



అమెరికా కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 4 గంటలకు విమానం ఉనల్కలేట్ నుంచి నోమ్‌కు వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం 2.37కు ప్రయాణం ప్రారంభించగా.. 3.16కు రాడార్ నుంచి దీనిజాడ అదృశ్యమైంది. నార్టోన్ సౌండ్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. సహాయక బృందాలు ఇప్పటికే అక్కడికి చేరుకొన్నాయి. దాదాపు వారం రోజుల క్రితం ఫిలడెల్ఫియాలోని షాపింగ్‌మాల్ సమీపంలో విమానం కూలింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఇళ్లు, కార్లు దగ్ధమయ్యాయి. ప్రమాదానికి గురైన విమానం మెడికల్ ట్రాన్స్‌పోర్టర్‌గా అధికారులు గుర్తించారు. ఆ సమయంలో విమానంలో నలుగురు సిబ్బందితోపాటు.. ఓ చిన్నారి, ఆమె తల్లి ఉన్నారు. వీరంతా ప్రాణాలు కోల్పోయారు. అంతకుముందే వాషింగ్టన్ డీసీ సమీపంలోని రొనాల్డ్ రీగన్ జాతీయ విమానాశ్రయం వద్ద ఓ ప్రయాణికుల విమానం ల్యాండ్ అవుతుండగా.. సైనిక హెలికాప్టర్ ఢీకొన్న సంగతి తెలిసిందే. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 9 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. దీనిలోని 64 మంది ప్రయాణికులు, హెలీకాప్టర్‌లోని నలుగురు సిబ్బంది మరణించారు.

# ...వయా జపాన్!

**బీజింగ్‌కు ఎన్విడియా చిప్పులు - ఎగబడుతున్న చైనీయులు**

అమెరికా-చైనా మధ్య ట్రేడ్ వార్ జపాన్‌లో తొక్కిసలాటకు కారణమైంది. తాజాగా టెక్ దిగ్గజం ఎన్విడియా అత్యాధునిక జీఫోర్స్ ఆర్టీఎక్స్ 50 గ్రాఫిక్ కార్డులను విడుదల చేసింది. ఈనేపథ్యంలో జపాన్‌లోని పాపులర్ షాపింగ్ సెంటర్ అకిహబర వద్ద ఎలక్ట్రానిక్స్ సంస్థ పీసీకౌబౌ అవులెట్‌లో వీటిని కొనుగోలు చేసేందుకు వందలమంది చైనీయులు అక్కడికి చేరారు. దీంతో తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో చుట్టుపక్కల ప్రాపర్టీ కూడా దెబ్బతినడంతో ఆ ఎలక్ట్రానిక్స్ సంస్థ క్షమాపణలు చెప్పింది. దీనికి మాతృ సంస్థ అయిన యూనిట్‌కామ్ టైజోహషిడ మాట్లాడుతూ.. "కొనుగోలు చేయడానికి వచ్చిన వారిలో 90శాతం మంది చైనా భాష మాట్లాడేవారే" అని వెల్లడించారు. ఈ గ్రాఫిక్ కార్డును జనవరి 30న విడుదల చేశారు. ఇది మరింత మెరుగైన గేమింగ్, విజువల్ అనుభవాలను ఇస్తుందని కంపెనీ చెబుతోంది. అయితే, అమెరికా విధించిన ఆంక్షల కారణంగా చైనాలో వీటిని విక్రయించడం లేదు.



కృత్రిమ మేధ, ఆయుధాలను బలోపేతం చేసేందుకు బీజింగ్ వీటిని వాడకుండా అడ్డుకునేలా రూపొందించింది. బలహీనపర్చిన చిప్‌లు మాత్రమే చైనాకు ఎగుమతి అవుతున్నాయని అక్కడి గేమర్లు పేర్కొన్నారు. ప్రస్తుతం చైనా బయట విక్రయించే ఆర్టీఎక్స్ 5090 చిప్ సెకనుకు 3,352 ట్రిలియన్ ఆపరేషన్స్ చేయగలదు. కానీ, చైనాలో విక్రయించే ఆర్టీఎక్స్ 5090డీ వెర్షన్ కేవలం 2,375 ట్రిలియన్ ఆపరేషన్స్ మాత్రమే చేయగలదు. దాదాపు 29శాతం తక్కువ శక్తిమంతమైంది. దీంతో జపాన్ వంటి దేశాల్లో వీటికి విపరీతమైన డిమాండ్ పెరిగిపోయింది.

ఈ నేపథ్యంలో పీసీకౌబౌ గురువారం లాటరీలో పేర్లు వచ్చిన వారికి జీఫోర్స్‌లోని అత్యాధునిక చిప్పులు అకిహబర వద్ద అమ్ముతామని ప్రకటించింది. దీంతో ఒక్కసారిగా చైనీయులంతా ఎగబడ్డారు. అమెరికాలో ఆర్టీఎక్స్ 5090 చిప్ ధర 1,999 డాలర్లు, అదే జపాన్‌లో అయితే 2,600 డాలర్లుగా ఉంది. ఇక చైనాలో విక్రయించే స్లో వెర్షన్ ఆర్టీఎక్స్ 5090డీ విలువ 2.270 డాలర్లుగా ఉంది. ఈ నేపథ్యంలో చైనాకు చెందిన రీసెల్లర్లు బయట మార్కెట్లో ఆర్టీఎక్స్ 5090 చిప్‌లను కొనుగోలు చేసి.. చైనాలో సగటున 5,700 డాలర్లకు విక్రయిస్తున్నారు.

చాటీ జీపీటీ, మెటా ఏఐ, గూగుల్ జెమినై కృత్రిమమేధ ప్లాట్‌ఫాంకు సవాలు విసిరే రీతిలో చైనాకు చెందిన డీప్ సీక్ ఏఐ ప్రాచుర్యం పొందడమే కాదు.. ఆండ్రాయిడ్ /యాపిల్ యాప్ స్టోర్స్‌లోనూ అగ్రస్థానం వహిస్తోంది. డీప్ సీక్ ఏఐ అభివృద్ధికి వినియోగించింది కూడా ఎన్విడియా చిప్ కావడం గమనార్హం.

## పదేపదే బ్యాటింగ్ స్థానం మార్పు

# రాహుల్‌తో ఆడుకుంటున్న కోచ్ గంభీర్



టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో టీమ్ మేనేజ్‌మెంట్ ముఖ్యంగా కోచ్ గౌతం గంభీర్ ఆటాడుకుంటున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో భారత్ ఘన విజయం సాధించింది. ప్రత్యర్థి సంధించిన 248 పరుగుల లక్ష్యాన్ని 68 బంతులు ఉండగానే ఛేదించింది. శుభ్‌మన్ గిల్ (87), శ్రేయస్ అయ్యర్ (59), అక్షర్ పటేల్ (52) దూకుడైన బ్యాటింగ్‌తో ఇంగ్లీష్ జట్టును చిత్తు చేశారు. బౌలింగ్‌లో హర్షిత్ రాణా, రవీంద్ర జడేజా చెరో 3 వికెట్లతో మెరిశారు. ఇతర బౌలర్లు కూడా వికెట్లు తీస్తూ పొదుపుగా బౌలింగ్ చేశారు. అయితే ఇదే తరుణంలో స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ బ్యాటింగ్ పొజిషన్ మార్చడం కొత్త చర్చకు దారితీసింది. అతడిపై కావాలనే కుట్ర చేస్తున్నారని సోషల్ మీడియాలో ఆరోపణలు వస్తున్నాయి.

భారత జట్టులో ఏ పొజిషన్‌లోనైనా బ్యాటింగ్‌కు దిగి పరుగులు చేసే సత్తా ఉన్న ఏకైక ప్లేయర్‌గా కేఎల్ రాహుల్‌కు మంచి పేరుంది. ఓపెనింగ్ నుంచి మిడిలార్డర్ వరకు చాలా స్థానాల్లో ఆడుతూ వస్తున్నాడతను. టీమ్ అవసరాన్ని బట్టి ఎక్కడ ఆడేందుకైనా అతడు వెనుకాడట్లేదు. అయితే దీని వల్ల అతడికి ఓ స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ అనేది లేకుండా పోయింది. అతడు బాగా రాణించిన 5వ నెంబర్ స్థానంపై గ్యారెంటీ లేకుండా పోయింది. దీంతో రాహుల్ తీవ్ర అసంతృప్తితో కనిపిస్తున్నాడు. నాగ్‌పూర్ వన్డేలో శ్రేయస్ అయ్యర్ ఔట్ అయ్యాక రాహుల్‌ను కాదని.. లెఫ్ట్-రైట్ కాంబినేషన్ ఉండాలనే కారణంతో అక్షర్ పటేల్‌ను బ్యాటింగ్‌కు పంపింది టీమ్ మేనేజ్‌మెంట్. ఆఖర్లో అక్షర్ ఔట్ అయ్యాక బరిలోకి దిగాడు రాహుల్. చేయాల్సిన పరుగులు తక్కువే ఉన్నా.. తన బ్యాటింగ్ ఆర్డర్ మార్చారనే బాధో లేదా నిరుత్సాహమో తెలియదు.. క్రీజులో చాలా అసౌకర్యంగా కదిలాడు. మొత్తానికి 2 పరుగులే చేసి ఔట్ అయ్యాడు. 2022 నుంచి ఇప్పటివరకు జరిగిన వన్డేల్లో మిడిలార్డర్‌లో దిగి ఎక్కువ పరుగులు చేసిన వారిలో రాహుల్ (30 మ్యాచుల్లో 1,235 పరుగులు) కూడా ముందు వరసలోనే ఉన్నాడు. ఉన్నాడు. అలాంటి ఆటగాడికి.. పదే పదే బ్యాటింగ్ ఆర్డర్ మార్చడం కరెక్ట్ కాదని వినిపిస్తోంది. కోచ్ గంభీర్ కావాలనే కుట్ర పన్నుతున్నాడని.. అతడికి బదులు ఇతర ఆటగాళ్లకు అవకాశాలు ఇస్తున్నాడని సోషల్ మీడియాలో కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రాహుల్ సీనియర్ బ్యాటర్ అని.. టీమిండియా మిడిలార్డర్‌లో అతడు చాలా కీలకమని అంటున్నారు. అతడు ఫామ్‌ను అందుకోవడం, కాన్ఫిడెన్స్‌తో ఉండటం చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్‌కు చాలా ముఖ్యమని సూచిస్తున్నారు. ప్రోత్సాహం లేకపోవడంతో రాహుల్ బాడీ లాంగ్వేజ్ కూడా సరిగ్గా లేదని.. అతడు డల్‌గా కనిపిస్తున్నాడని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. టీమిండియా సారథి రోహిత్‌కు తెలిసే ఇది జరుగుతోందా.. ఇందులో అతడు జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.



# ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడేనా?

- ఎన్‌సీఏలో టెస్టులు పూర్తి
- నివేదిక అనంతరం నిర్ణయం

ఆస్ట్రేలియా పర్యటన సమయంలో టీమిండియా నెంబర్ వన్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు వెన్నునొప్పి తిరగబెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్ లో బౌలింగ్ కూడా చేయలేకపోయాడు. నెల రోజులుగా అతడి ఫిట్‌నెస్‌పై అందరిలోనూ ఆందోళన నెలకొంది. ఇంగ్లండ్‌తో తొలి రెండు వన్డే మ్యాచ్‌లకు అతడిని జట్టులోకి తీసుకోలేదు. మూడో వన్డేలో చోటు కల్పించిన మేనేజ్‌మెంట్.. బుమ్రాను వైద్య పరీక్షల కోసం జాతీయ క్రికెట్ అకాడమీకి (ఎన్‌సీఏ) పంపించింది. ఫిట్‌నెస్, గాయం తాలూకా టెస్టులను నిర్వహించి రిపోర్ట్ సమర్పించాలని సూచించింది. దీంతో ఇప్పటికే అక్కడికి వెళ్లిన బుమ్రాకు స్కానింగ్ సహా ఇతర పరీక్షలు ముగిసినట్లు వార్తలు వస్తున్నాయి. బీసీసీఐ వైద్య బృందం సమక్షంలో ఈ టెస్టులను నిర్వహించినట్లు తెలుస్తోంది. జనవరిలో ఒకసారి స్కానింగ్ తీశారని.. ఇప్పుడు మళ్లీ స్కానింగ్ చేసినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆ రెండింటినీ న్యూజిలాండకు చెందిన వైద్యుడు రోవన్ స్కౌటెన్ పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

### అప్పట్లోగానే మార్పులు..

ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టును ఇప్పటికే బీసీసీఐ ప్రకటించింది. అందులో బుమ్రాకు చోటు కల్పించింది. అయితే, జట్టులో ఏమైనా మార్పులు చేసుకోవాలంటే ఈ నెల 12 తుది గడువు. ఆలోగానే మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ బుమ్రా ఫిట్‌నెస్ సాధిస్తే మాత్రం ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో ఆడటం ఖాయమే. అప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోనూ దిగుతాడు. అలాకాకుండా.. వెన్ను గాయం పూర్తిగా తగ్గకపోతే మాత్రం బుమ్రా విషయంలో మేనేజ్‌మెంట్ రిస్క్ తీసుకోకపోవచ్చు. అప్పుడు బుమ్రా స్థానాన్ని మరొక పేసర్ లేదా స్పిన్నర్లతో ఎవరితో భర్తీ చేస్తారో చూడాలి. హర్షిత్ రాణాను ఎలాగూ ట్రావెల్ రిజర్వ్‌గా బీసీసీఐ సెలక్టర్లు ఎంపిక చేశారు. అతడిని అలాగే ఉంచి వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకునే అవకాశం ఉండొచ్చు.

# కెప్టెన్ రోహిత్ నుంచి పూర్తి మద్దతు

- ఆయన మాటలు ధైర్యాన్నిచ్చాయి
- వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్

భారత వన్డే జట్టుకు వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎంపికైన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లోనే అద్భుతమైన ఇన్నింగ్స్‌తో గిల్ (87) అదరగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు. మైదానంలో తనకు కెప్టెన్ రోహిత్ నుంచి పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తోందని గిల్ తెలిపాడు. ఏ విషయం చెప్పాలనుకున్నా నిర్మొహమాటంగా చెప్పమని రోహిత్ సూచించినట్లు శుభ్‌మన్ వెల్లడించాడు. నా బ్యాటింగ్ స్టైల్లో పెద్దగా మార్పులు లేవు. కానీ, ఆడే విధానం మార్చుకున్నా. సానుకూల దృక్పథంతో ఆడాను. కొత్త బంతితో పేసర్లకు అనుకూలంగా ఉంటుందని తెలుసు. 70ల్లోకి వచ్చాక పుల్ షాట్లను ఆడేందుకు ప్రయత్నించా. శ్రేయస్ ముందే పేసర్లపై ఎదురుదాడి



మొదలుపెట్టాడు. అది మాకు కలిసొచ్చింది. వైస్ కెప్టెన్‌గా మైదానంలోనూ సారథికి అవసరమైన సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటా. రోహిత్ కూడా ఆ విషయంలో ఏమాత్రం ఇబ్బందిపడొద్దని చెబుతాడు. అతడి మాటలు ఎంతో ధైర్యాన్నిచ్చాయి. ఏవైనా సూచనలు ఇచ్చినా తీసుకుంటాడు. కెప్టెన్‌గా అతడు ఎలా ఆలోచిస్తాడనే దానిని తెలుసుకుంటున్నానని గిల్ వెల్లడించాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఫిట్‌నెస్ పైనా గిల్ స్పష్టత ఇచ్చాడు. ఉదయం నిద్ర లేచిన తర్వాత మోకాలి వాపు వచ్చినట్లు కోహ్లి గుర్తించాడు. అందుకే, అతడికి విశ్రాంతి ఇచ్చాం. అదేమీ పెద్ద సమస్యకాదు. రెండో మ్యాచ్‌కు వచ్చేస్తాడని గిల్ తెలిపాడు.

### బ్యాటింగ్ ఆర్డర్లో ముందొస్తానని తెలుసు:అక్షర్ పటేల్

బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకొచ్చిన అక్షర్ పటేల్ (52) హాఫ్ సెంచరీ సాధించాడు. గిల్‌తో కలిసి నాలుగో వికెట్‌కు శతక భాగస్వామ్యం నిర్మించాడు. మ్యాచ్ అనంతరం అక్షర్ మాట్లాడుతూ... ఎడమ - కుడి కాంబినేషన్ నేపథ్యంలో నేను బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకువస్తానని తెలుసు. హాఫ్ సెంచరీ సాధించడం బాగుంది. బౌలింగ్‌లోనూ కీలక సమయంలో వికెట్లు దక్కాయి. పవర్ ప్లేలో స్పిన్‌తో కట్టడి చేయాలని భావించాం. సరైన ప్లేస్‌లో బంతిని సంధిస్తే ఫలితం సానుకూలంగా ఉంటుందని బావించాం. అందుకు తగినట్లుగానే బంతులు వేసి వికెట్లు తీశామని అక్షర్ వెల్లడించాడు.

# సినిమా చూస్తుంటే కెప్టెన్ రోహిత్ నుంచి ఫోన్ వచ్చింది

ఇంగ్లండ్‌పై నాగ్‌పూర్‌లో జరిగిన తొలి వన్డేలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి గాయం కారణంగా అనూహ్యంగా తుది జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ సత్తా చాటాడు. భీకరమైన బౌలర్ జోఫ్రా ఆర్చర్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో శ్రేయస్ కీలకపాత్ర పోషించాడు. స్వల్ప వ్యవధిలో ఓపెనర్లు పెవిలియన్‌కు చేరిన అనంతరం క్రీజ్లోకి వచ్చిన శ్రేయస్ వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్కు 94 పరుగులు జోడించాడు. ఈక్రమంలో కేవలం 36 బంతులకే 59 పరుగులు చేశాడు. అయితే, మ్యాచ్‌లో తాను ఆడటంపై ఓ ఫన్నీ స్టోరీ ఉందని అయ్యర్ వెల్లడించాడు.

మ్యాచ్‌కు ముందురోజు రాత్రి ఓ సినిమా చూస్తూ ఉన్నా. ఆ రాత్రంతా అలానే చూస్తూ ఉండాలనుకున్నా. ఎలాగూ ఛాన్స్ రాదనే భావనలో ఉన్నా. అప్పుడే కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి ఫోన్ వచ్చింది. విరాట్ కోహ్లికి మోకాలిలో వాపు వచ్చింది. నువ్వు మ్యాచ్‌లో ఆడాల్సి ఉంటుందన్నారు. వెంటనే నా రూముకు వెళ్లి నిద్రపోయా. అందుకే, నాకు ఈ విజయం, ఈ ఇన్నింగ్స్ రెండూ గుర్తుండిపోతాయి. విరాట్‌కు గాయం కావడం వల్లే నాకు అవకాశం వచ్చింది. కానీ, నేను మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగానే ఉన్నా. ఎప్పుడైనా ఛాన్స్ వస్తుందని నాకు తెలుసు" అని శ్రేయస్ తెలిపాడు.

ఇలాంటిదే గత ఆసియా కప్ సమయంలోనూ చోటుచేసుకుంది. నేను గాయపడటంతో నా స్థానంలోకి మరొక ప్లేయర్ వచ్చాడు. అతడు సెంచరీ సాధించాడు. ఇలా జరగడం ఆటలో సహజమే. నేను గత దేశవాళీ సీజన్ మొత్తం ఆడా. అక్కడ చాలా పాఠాలు నేర్చుకున్నా. ఇన్నింగ్సును ఎలా

- తొలి వన్డేలో అవకాశంపై శ్రేయస్



ముందుకు తీసుకెళ్లాలో తెలుసుకున్నా. నా వైఖరిని మార్చుకోలేదు. ఆడే విధానం మెరుగుపర్చుకున్నానని శ్రేయస్ తెలిపాడు.

### కొనసాగించాలి: జహీర్‌ఖాన్

ఇంగ్లండ్‌తో తొలి వన్డే మ్యాచ్‌లో అద్భుతమైన హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన శ్రేయస్ ఆత్మవిశ్వాసం అద్భుతమని.. తదుపరి మ్యాచుల్లోనూ ఇలాగే కొనసాగిస్తే బాగుంటుందని భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ వ్యాఖ్యానించాడు. విరాట్ కోహ్లికి గాయం కారణంగా శ్రేయస్‌కు ఆడే అవకాశం వచ్చింది. అయితే రెండో వన్డే నాటికి విరాట్ సిద్ధమవుతాడని ఇప్పటికే వైస్ కెప్టెన్ గిల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జహీర్ స్పందిస్తూ... ప్రతిఒక్కరూ శ్రేయస్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతున్నారు. కానీ, అతడు ఎదురుదాడి చేసిన తీరు అద్భుతం. అప్పటికే భారత్ రెండు వికెట్లను కోల్పోయి ఉంది. ఆ సమయంలో ఎవరైనా సరే కాస్త నెమ్మదిగా ఆడేందుకు ప్రయత్నిస్తారు. కానీ, శ్రేయస్ కాన్ఫిడెన్స్ స్థాయి అద్భుతంగా ఉండటంతో ప్రత్యర్థిపై దూకుడు ప్రదర్శించాడు. పిచ్ నుంచి బౌలర్లకు కాస్త సహకారం లభిస్తోంది. అలాంటప్పుడు లక్ష్య ఛేదన విషయంలో మేం వెనకడుగు వేసేదే లేదంటూ శ్రేయస్ ముందుకుసాగాడు. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ భాగస్వామ్యం జట్టు విజయంలో కీలకం. అందుకే, మంచి ఫామ్లో ఉన్న బ్యాటర్‌ను పక్కనపెట్టడం సరైంది కాదని అభిప్రాయపడ్డాడు.

### ఎలా పక్కన పెడతారు: చోప్రా

కోహ్లి ఫిట్‌గా లేకపోవడంతో శ్రేయస్‌కు అవకాశం వచ్చింది. అయితే, వన్డే ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో వచ్చి 500 పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్ శ్రేయస్, అలాంటి ప్లేయర్‌ను ఎలా బెంచ్‌కే పరిమితం చేస్తారు? అతడు లేకపోతే ఎవరు సెకండ్ డౌన్లో వస్తారు? విరాట్ కోహ్లి ఆడతాడా? లేకపోతే గిల్‌ను నాలుగో ప్లేస్లోకి పంపిస్తారా.. అని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఎక్స్‌లో పోస్టు చేశాడు.

## బ్లో అప్



సాయి మంజ్రేకర్



# భళా.. బాలయ్యా!

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు విశేష సేవలందించిన నటుడు బాలకృష్ణకి పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంలో..తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు ఆయన నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పి భరత్ భూషణ్, సెక్రటరీ కెఎల్ దామోదర్ ప్రసాద్, కోశాధికారి తుమ్మల ప్రసన్న కుమార్.. అలాగే తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కె ఎల్ దామోదర్ ప్రసాద్, సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ కె అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్, సెక్రటరీ కె అమ్మిరాజు, కోశాధికారి వి సురేష్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్ సెక్రటరీ ఉమర్జీ అనురాధ తదితరులు కలిసి నందమూరి బాలకృష్ణకు శాలువాలు కప్పి సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపారు. 'నందమూరి బాలకృష్ణ నటుడిగానే కాదు, సినీ పరిశ్రమకు, సేవా కార్యక్రమాలకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కడం గర్వించదగ్గ విషయం" అని పలువురు వ్యాఖ్యానించారు. "ఈ అవార్డు నాకు, మా కుటుంబానికే కాదు, తెలుగు సినీ పరిశ్రమకు వచ్చిన గౌరవం. ఇది నాకు మరింత బాధ్యత పెంచింది" అని బాలకృష్ణ వ్యాఖ్యానించారు.



# నీ ముఖం దర్శనమవుతుంది సామీ..

నాగచైతన్య, సాయిపల్లవి లీడ్ రోల్స్‌లో దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించిన చిత్రం తండేల్. శుక్రవారం చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చిన సందర్భంగా చైతన్య సతీమణి శోభితా ధూళిపాళ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఇన్ స్టోరీస్‌లో తండేల్ పోస్టర్ షేర్ చేసిన ఆమె.. సినిమా రిలీజ్‌పై ఆనందం వ్యక్తంచేశారు.

'ఈ సినిమా మేకింగ్ సమయంలో మీరు చాలా ఫోరస్, పాజిటివ్‌గా ఉండటం చూశాను. ఈ అద్భుతమైన ప్రేమకథా చిత్రాన్ని అందరితోపాటు నేను కూడా చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఫైనల్లీ గడ్డం షేవ్ చేస్తావు. ద

మొదటిసారి నీ ముఖం దర్శనమవుతుంది సామీ? అని పేర్కొన్నారు. దీనిపై చైతన్య స్పందిస్తూ.. 'థాంక్యూ బుజ్జితల్లి" అన్నారు. శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశం గ్రామానికి చెందిన పలువురు మత్స్యకారులు వేటకు వెళ్లగా, పాకిస్థాన్ కోస్ట్ గార్డుకు చిక్కి రెండేళ్లు జైలు శిక్ష అనుభవించిన ఘటన ఆధారంగా సినిమా తెరకెక్కడం తెలిసిందే. ఇందులో చైతన్య పొడవాటి జుత్తు, గడ్డంతో కనిపించనున్నారు. దీంతో సినిమా ఒకే చేసిన నాటినుంచి గడ్డంలోనే ఉన్నాడు చైతన్య.

# గర్వపడే సినిమాలే చేశా

తెలుగుతోపాటు, తమిళ, హిందీ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ అలరిస్తున్నారు నటి పూజాహెగ్దే. ఇటీవలే 'దేవా' సినిమాతో జర్నలిస్టు దియా పాత్రలో ప్రేక్షకుల్ని పలకరించిన పూజా.. తన అప్‌కమింగ్ సినిమా రెట్రో గురించి మాట్లాడారు.

"నేను ఇప్పటివరకూ నటించిన సినిమాలన్నీ గర్వపడేలాంటివే. వాటన్నిటికంటే 'రెట్రో' చాలా ప్రత్యేకం. నాకు ఆ సినిమాలోని ప్రతీ సన్నివేశం ఇష్టమే. సన్నివేశాల చిత్రీకరణ, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. సెట్లో టీమ్ అంతా ఎనర్జిటిక్‌గా వర్క్ చేశారు. ప్రత్యేకించి నాపాత్రను బాగా రూపొందించారు.



ప్రస్తుతం ఎడిటింగ్‌లో ఉన్నందున ఇంకా నేను పూర్తి సినిమాను చూడలేదు. సినిమాను పూర్తిగా చూడకుండానే ఇంత నమ్మకంగా ఉన్నాను" అన్నారు హెగ్దే. కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వంలో సూర్య హీరోగా తెరకెక్కుతోన్న 'రెట్రో' మే1న విడుదల కానుంది. సినీ రంగంలోకి అడుగుపెట్టి దశాబ్దం గడిచింది.ఇన్నేళ్ల ప్రయాణంలో విభిన్నమైన కథల్లో భాగమైనా.. నటించాల్సిన పాత్రలు మిగిలేఉన్నాయి. లోడెడ్ యాక్షన్ సినిమాలు, తండ్రీ కూతుళ్ల అనుబంధంతో తీర్చిదిద్దే కథలు, పిల్లల కోసం'హ్యారీ పోటర్' లాంటి చిత్రాల్లో నటించాలనుకుంటున్నా"అన్నారు పూజా హెగ్దే.

# సీక్వెల్‌గా 'మంగళవారం'

'ఆర్ఎక్స్ 100' విజయం తర్వాత దర్శకుడు అజయ్ భూపతి.. నటి పాయల్ రాజ్‌పుత్ కాంబోలో వచ్చిన మరో హిట్ సినిమా 'మంగళవారం'. విభిన్నమైన సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్‌గా ముస్తాబైన చిత్రం.. సినీప్రియులకు కొత్త అనుభూతిని అందించి సత్తా చాటింది. ఇప్పుడీ సినిమాకి కొనసాగింపుగా'మంగళవారం 2'నుతీసుకొచ్చేందుకు అజయ్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని..త్వరలోనే చిత్రీకరణ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.అయితే ఈసీక్వెల్లో పాయల్ ఉండ దని.. ఓ స్టార్ నాయిక ప్రధాన పాత్ర పోషించే అవకాశముందని వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# ఉప్పెన దర్శకుడితో..

రామ్ చరణ్ హీరోగా చేసిన "గేమ్ ఛేంజర్" లేటెస్ట్‌గా ఓటిటిలో స్ట్రీమింగ్‌కి వచ్చిన సంగతి తెలిసిందే. తదుపరి సినిమాకు రెడీ అవుతున్నాడు చరణ్. యంగ్ దర్శకుడు బుచ్చిబాబు సానాతో తన కెరీర్ 16వ సినిమా చేస్తున్నాడు. ఇపుడు షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉండగా మేకర్స్ హైదరాబాద్‌లో సినిమా సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ చిత్రంలో ఫేమస్ వెబ్ సిరీస్ మీర్జాపూర్ నటుడు దివ్యేందు శర్మ కూడా ఉన్న సంగతి తెలిసిందే.

మరి అనౌన్సమెంట్‌తోనే సాలిడ్ రెస్పాన్స్‌ని అందుకోగా.. లేటెస్ట్‌గా తాను సినిమా సెట్స్‌లో అడుగు పెట్టినట్టుగా చెబుతున్నారు. అలాగే చరణ్‌తో కూడిన సీన్స్‌లోనే పాల్గొన్నట్టుగా టాక్. అయితే ఈ సినిమాలో మున్నాభాయ్ నెగిటివ్ షేడ్‌లో కనిపిస్తాడని చెబుతున్నారు.



# ఆ క్రష్‌ని దాటేశాను!

నేషనల్ క్రష్ ట్యాగ్‌ని ఉద్దేశించి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు నటి రష్మిక. 'వయసుతో సంబంధం లేకుండా నేనిప్పుడు అందరి ప్రేమాభిమనాలు సొంతం చేసుకుంటున్నా'నన్నారు. '2016లో నటించిన తొలి చిత్రం కెరిక్ పార్టీ' విడుదలైనప్పటి నుంచి నేషనల్ క్రష్ అనే టైటిల్ మొదలైంది. అంతకంటేముందు, చదుకునే రోజుల్లో కాలేజీ మొత్తానికి నేనే క్రష్. ఆ తర్వాత కర్ణాటక క్రష్.సినిమాల్లోకి వచ్చాక నేషనల్ క్రష్ ఆయ్యా. యువతతోపాటు ప్రేక్షకులందరూ నన్ను అమితంగా ఇష్టపడటం చూస్తుంటే 'నేషనల్ క్రష్' అనే దశనుంచి ముందుకు వచ్చినట్లుంది. ఇప్పుడెవరైనా ప్రేక్షకులు నన్ను కలిసి.. "ప్రతి ఒక్కరి హృదయాల్లో మీరే ఉన్నారు" అని చెబుతుంటే నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. ఇప్పుడు ప్రేక్షకుల జీవితాల్లో బాగమైపోయానని పిస్తుంది" అని రష్మిక ఆనందం వ్యక్తం చేశారు. రష్మిక ప్రస్తుతం 'చావా' ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నారు.చత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా దీన్ని రూపొందించారు. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌకల్, ఆయన సతీమణి యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న ఇది విడుదల కానుంది. ఈ సినిమాలో యాక్ట్ చేయడం గురించి రష్మిక మాట్లాడుతూ.. 'దక్షిణానికి చెందిన నాకు మహారాష్ట్ర మహారాణి పాత్రలో నటించడానికి అవకాశం వచ్చిందంటే నమ్మలేకపోయా.కెరీర్ పరంగా నాకు ఎంతో ప్రత్యేకమైన మూవీ. నాకు ఈ 'అవకాశాన్ని ఇచ్చినందుకు దర్శకుడు లక్ష్మణ్‌కు ధన్యవాదాలు' అని పేర్కొంది.

